నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 20, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## రైతులకు విత్తన సరఫరా తెలంగాణ విత్తన రంగ అభివృద్ధి పై మంత్రి తుమ్మల నాగేశ్వర సమీక్షా సమావేశం



8 లో..

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఫెర్టిలైజర్ షాపులు




- ఇష్టానుసారంగా బయోవిక్రయాలు
- నష్టపోతున్న రైతులు
- అనుభవం అర్హత లేకుండా షాపుల నిర్వహణ
- అరువు పేరుతో అధిక వసూళ్లు
- అప్పుల ఊబిలో కురుక్కుపోతున్న రైతులు

2 లో..



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ముందు చూస్తే నుయ్యి... వెనుక చూస్తే గొయ్యి అనే పరిస్థితిలో ఉన్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎరువులపై నిలువు దోపిడీ పెస్టిసైడ్ పై అధిక ధరల వలన ఫర్టిలైజర్ షాప్ ల ఆగడాలను భరించలేకపోతున్నామని రైతులు కన్నీటి పర్వతంగా విలపిస్తున్నారు. భారతదేశంలో అత్యధిక శాతం జనభా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. రైతే రాజు అని పిలవబడే భారతదేశంలో ఎక్కువ శాతం నిరక్షరాస్యులు ఉన్నారు. గిరిజనులు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. నిస్వార్థంగా భూమినే నమ్ముకుని చమటను ధార పోసి పంట గింజలను పండించి అన్నం పెడుతున్న రైతులకు ఎవరైనా రుణపడి ఉండాల్సిందే కానీ దానికి విరుద్ధంగా ఫెర్టిలైజర్ షాప్ యాజమాన్యాలు మాత్రం రైతుల నడ్డి విరుస్తున్నారు.

# నిబద్ధతతో పరిపాలన సాగిద్దాం

-ప్రభుత్వ పాలనలో అధికారుల ది గొప్ప పాత్ర
-నియోజకవర్గ పాలనలో పెద్దన్న పాత్ర పోషిస్తా.
- అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తా
-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్) - నిబద్ధతతో పరిపాలన సాగిద్దామని, ప్రభుత్వ పాలనలో అధికారుల ది గొప్ప పాత్ర అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పట్టణంలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.



2 లో..

## అమృత హాస్పిటల్ ఆపన్న హస్తం



2 లో..

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఫెర్టిలైజర్ షాపులు

ఫెర్టిలైజర్ షాపు యజమానులు తమ స్వలాభం కోసం రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సొమ్ము ఒకరిది సోకొకరిది అన్నట్టుగా లైసెన్స్ ఒకరిది లాభాలు మరొకరిది. మండలాల్లో కొన్ని వందల ఫెర్టిలైజర్ షాపులు నడిపిస్తున్నారు. కానీ అందులో లైసెన్స్ ఒకరి పేరు మీద వ్యాపారం చేసేది మరొకరు ఎటువంటి అర్హత అవగాహన అనుభవం లేకుండానే రైతులకు చీడపురుగు నివారణకై ఇవ్వాల్సిన మందులు ఇవ్వకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రైతులను మాయమాటలు చెప్పి అధిక లాభాల కోసం కక్కుర్తి పడి తమ షాపులో ఉన్న పెస్టిసైడ్ మందులను రైతులకు అంటబెట్టి రైతులకు మోసం చేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. టేకులపల్లి మండలం పూర్తిగ ఏజెన్సీ ప్రాంతం ఇక్కడ నివసించే ప్రజలు గిరిజనులు నిరక్ష రాశులు కావడంతో ఫెర్టిలైజర్ షాపుల యజమానులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా రైతుల శ్రమను నిలువు దోపిడీ చేస్తున్నారు. యూరియా ఒక బస్తాకి రూ 266లకే అమ్మ వలసింది కానీ రూ 350లకి అమ్ముతూ అదనంగా రూ 90 లు ఒక బస్తాపై నిలువు దోపిడీ చేస్తున్నారు. ఫెర్టిలైజర్ షాపుల్లో యాజమాన్లు అందులో పనిచేసే వర్కర్లు ఎటువంటి అర్హత లేకున్నా చలామణి అవుతూ రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండల ప్రజలు ఎంతో ఆవేదనాన్ని వ్యక్తం చేశారు. లైసెన్స్ ప్రమాణాలను పాటించకుండా ఫెర్టిలైజర్ షాప్ యజమానులు ఇష్టను సారంగా వ్యవహరిస్తున్నారని అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని మండల ప్రజలు అంటున్నారు. పట్టించుకోవలసిన వ్యవసాయ అధికారులు కాసులకు కక్కుర్తి పడి యాజమాన్లకు వత్తాసు పలుకుతున్నారని మండల రైతులు మండిపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బయో నియంత్రణలో ఉన్నప్పటికీ మండలంలో పూర్తిస్థాయిలో బయోను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. ఎవరైనా బయో నియంత్రణలో ఉందిగా అని అడిగితే కోర్టు ఆర్డర్ ఉందని చెబుతూ నియంత్రణలో ఉన్న బయోలను కూడా విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. మండలంలో అధిక శాతం రైతులు సొంత పెట్టుబడి లేక అరువు పెడితే ఫర్టిలైజర్ యజమానులు తమకు ఇష్టం వచ్చినంతగా ధరలు రాసుకునేవారని రైతులు అంటున్నారు. అధిక ధరలే కాకుండా అరువు తీసుకున్నప్పటి నుండి అదనంగా వడ్డీ వేసి రైతుల నడ్డి విరుస్తున్నారని రైతులు ఆవేదన వెళ్లబుచ్చు కుంటున్నారు. పర్యవేక్షించవలసిన అధికారులు మాత్రం ప్రతినెల జీతాలు తీసుకుంటూ అలాగే ముడుపులు అందుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. ఫెర్టిలైజర్, ఫెర్టి సైడ్ యజమానులు రైతుల శ్రమను దోచుకుంటూ రైతులను అప్పుల ఉబ్బిలో పడేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో ఫెర్టిలైజర్ షాపులు పుట్టగొడుగుల వెలిశాయని వాటిపై నియంత్రణ లేకపోవడం ఎంతో విచారకరమని రైతులు అంటున్నారు. మొలక వేసిన దగ్గర నుండి పంట చేతికి వచ్చే వరకు రైతులు మోసపోతూనే ఉన్నారని ఇంకా రైతు రాజు ఎలా అవుతాడని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెస్టిసైడ్ ఫెర్టిలైజర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# నిబద్ధతతో పరిపాలన సాగిద్దాం

**-ప్రభుత్వ పాలనలో అధికారుల ది గొప్ప పాత్ర**
**-నియోజకవర్గ పాలనలో పెద్దన్న పాత్ర పోషిస్తా.**
**- అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తా**
**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్) – నిబద్ధతతో పరిపాలన సాగిద్దామని, ప్రభుత్వ పాలనలో అధికారుల ది గొప్ప పాత్ర అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పట్టణంలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయా శాఖల అధికారులు నూతనంగా శాసనసభ్యునిగా ఎన్నికైన సాంబశివరావు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం రెండు పట్టణాలు ఐదు మండలాలుగా ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు తమ కార్యకలాపాలను నిర్వహించాలని కోరారు. నియోజకవర్గం రానున్న కాలంలో పెద్ద పారిశ్రామిక ప్రాంతంగా విరజిల్లాలని అన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పుటకు అనువైన ప్రాంతాలను గుర్తించి పరిశ్రమలు నెలకొల్పుటకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతానన్నారు. పాల్వంచ పట్టణ మునిసిపల్ ఎన్నికలు జరగక నేటికీ 21 సంవత్సరాల కాలం పూర్తయిందని, పాల్వంచ మునిసిపల్ ఎన్నికలు త్వరలో జరుగుటకు అధికారులు న్యాయపరమైన సలహాలు సూచనలు ఇస్తూ ఎన్నికలు జరిగే విధంగా కృషి చేయాలని చెప్పారు. నియోజకవర్గంలో నిలిచిపోయిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను అతి త్వరలో పున ప్రారంభించి ప్రాంత అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ ప్రాంత ప్రజలు తనపై విశ్వసనీయతను ఉంచి జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలనను నియోజకవర్గ ప్రజలకు అందిస్తానని అన్నారు. ఈ ప్రాంతలో కొత్త బొగ్గు బావులను పరిశ్రమలను పాల్వంచలోని స్పాంజ్ ఇలాంటి పరిశ్రమలను పునరుద్ధరించి నిరుద్యోగులకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలను కల్పిస్తానన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వంలోని పెద్దలతో సంప్రదింపులు జరిపి తీసుకొస్తానన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చుటలో ప్రభుత్వ అధికారులు ముందంజలో ఉండాలని కోరారు. ప్రజా సమస్యలు వాటిని పరిష్కరించుట కొరకు నియోజకవర్గ అధికారులతో కలసి వారంలో ఒకరోజు తానే స్వయంగా ప్రజా సమస్యల పరిష్కారానికి హాజరవుతానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డి సి వై ఎం వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీత, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నాగ సీతారాములు, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ సోనా, చుంచుపల్లి ఎంపీపీ శాంతి, సిపిఐ కౌన్సిలర్లు, మండల కార్యదర్శులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమృత హాస్పిటల్ ఆపన్న హస్తం







కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం యానాంబైలు గ్రామ పంచాయతీ పరిధిలోని సరేకళ్ళు అనే గిరిజన గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు డాక్టర్ జయ దుప్పట్లు, పిల్లలకు స్నాక్స్ ను మంగళవారం అందించడం జరిగింది.గత కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరగడంతో అడవిలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు చలి తీవ్రతతో ఇబ్బందులుపడుతున్నారని తెలుసుకున్న హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కొత్తగూడెం పట్టణంలోని అమృత హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బాబురావు, డాక్టర్. జయ సహాయసహకరలతో ఆ గిరిజన గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు దుప్పట్లు, పిల్లలకు స్నాక్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, లేంటిల్, గంగా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలసిన సర్పంచ్

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను అన్నపురెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బోడా పద్మ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గడుగులపల్లిలో ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, కుమ్మరి కుంట(బతుకమ్మ చెరువు)ను సుందరీకరించి మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాల, రంగాపురం క్రాస్ రోడ్ నుండి మాదారం వరకు, అన్నపురెడ్డిపల్లి నుండి పెనగడప క్రాస్ రోడ్డు వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, చింతల బంధం వ్యవసాయ రహదారిని ఆధునికరించాలని వినతి పత్రంలో పేర్కొని ఎమ్మెల్యే కు అందజేశామన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో అమలయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఆమె వెంట అన్నపురెడ్డిపల్లి ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, ధారావత్ వెంకటేశ్వర్లు, మరిదు వేణు, బాలసాని శీను, తదితరులు ఉన్నారు.



## క్రీడాకారునికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు,సూర్య (మేజర్‌న్యూస్)– మండలంలోని కూనవరం గ్రామానికి చెందిన పాటి నాగరాజు కుమారుడు పాటి సిద్ధివిగ్నేశ్వర్ జూనియర్ నేషనల్ ఫుట్ బాల్ ఎస్ జి ఎఫ్ క్రీడకు మణుగూరు నుండి ఎంపికైయ్యాడు. అతని ఆర్థిక స్థోమత బాలేదని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలుసుకొని మంగళవారం ఎమ్మార్వో ఆఫీస్ లో క్రీడాకారుడిని అభినంధించి ఖర్చుల నిమిత్తం రూ 10,వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘువేందర్ రెడ్డి , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్‌మస్ వేడుకలు

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గల సియోను ప్రార్థన మందిరంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందుగా గ్రామంలో గల ప్రార్థనా మందిరాన్ని రంగులతో అలంకరించారు. ఈ క్రమంలో ముందస్తుగా నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలలో రామన్న గూడెం, పండువారిగూడెం, నాగుల పంపు, దిబ్బ గూడెం, అల్లిగూడెం గ్రామాలకు సంబంధించిన సంఘస్తులు విశ్వాసుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మందిరంలో కొవ్వొత్తుల వెలుగులతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ క్రీస్తు గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు సున్నం సియోను కుమార్, కొయ్యలగూడెం పాస్టర్ పీటర్ రాజు, ప్రకాష్ రావు, నడ్డి దేవదాస్, నెహ్రూ గంగన్నగూడెం సీయోను కుమార్ రాజు, రాందాస్, రమేష్, సియోన్ యూత్ పాటు సంఘ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రీను భద్రాద్రి సేవలు మరువలేనివి



**– ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు...**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలంలో గ్రీన్ భద్రాద్రి సేవలు మరువలేనివని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు పర్యావరణ ప్రేమికులు అందరివాడు, నిస్వార్ధపరుడు, ప్రజా సావే లక్ష్యముగా పని చేస్తు వికలాంగులు, అనాధలు ,నిరుపేదలకు, సహాయం చేయడమే తమ వంతుగా , ఉద్యోగ సర్వీసులో ప్రారంభించిన సేవను ఉద్యోగ విరమణ తర్వాత కూడ నిరంతరం నిరుపేదలకు సహాయం చేస్తు పెద్ద మనసుతో ప్రజా సేవలోకొనసాగుతూ ముందు నిలిచిన డాక్టర్ గొల్ల భూపతి రావు మంగళవారంఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు దంపతుల ను కలసి సన్మానం చేసి అభినందించారు. ఎమ్మెల్యే అనంతరం మాట్లాడారు. గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాల నుండి నిరంతరాయంగా,నిస్వార్ధంగా, ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజల శ్రేయస్సు కోసం, భావితరాల భవిష్యత్తు కోసం మొక్కలు నాటుతూ భద్రాచలంలో ఇంతటి వృక్షసంపదను సమకూర్చుడం అభినందనీయమని కొనియాడారు. గ్రీను భద్రాద్రికి తమ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని భవిష్యత్తులో మరింత కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ గొల్ల భూపతి రావు, గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు,, కార్యదర్శి శ్రీరంగ సంపత్ ,ఫౌండర్స్ పోలిశెట్టి రంగారావు ,జి రాజారెడ్డి ,గౌరవ అధ్యక్షులు యోగి సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు జి ,శివ శంకర్ రావు, పల్లంటిటిదేశప్ప,, గోళ్ళ భూపతిరావు, కృష్ణారావు, ఉపాధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు, అబ్రహం ,వీరయ్య, తుమ్మలపల్లి గణేశ్వరరావు, హరిచంద్ర నాయక్, ఆదర్శ కుమార్ ,మల్లికార్జునరావు, కట్ట నాగేంద్రబాబు, పామరాజు, వెంకటేశ్వరరావు, కడాలి పిఆర్టిఎల్ సుబ్బారావు ,రమణ, సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని రాజమండ్రిలో 2024 జనవరి 5,6,7 తేదీలలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడపత్రికను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు మహాసభల నిర్వాహకులకు కవులకు, కళాకారులకు ఎమ్మెల్యే కూనంనేని అభినందనలు తెలిపారు. ఆ తరువాత అంతర్జాతీయ తెలుగు మహాసభల సంచాలకులు,గజల్ కవి రాజేష్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే మహాసభలలో ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ నిర్వహణలో వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు, కవిసమ్మేళనం, కథా పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు వంటి అనేక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సుమారు 70 దేశాల నుండి ప్రతినిధులు, లక్షలమంది సాహితీ ప్రియులు పాల్గొంటారని, నాలుగు రాష్ట్రాల గవర్నర్లను, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను,మంత్రులను, చలన చిత్ర ప్రముఖులను, సాహితీవేత్తలను ఆహ్వానించామని తెలిపారు. ప్రజలందరూ పాల్గొని సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి తూముల శ్రీనివాస్, లఘుచిత్ర దర్శకులు,రచయిత కొత్తపల్లి శేషు, ప్రముఖ కవి నాగులపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరంను సన్మానించిన మండల పీఆర్ టియు సంఘం ఉపాధ్యాయులు

**–ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి**



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –ఎమ్మెల్యే కోరం. కనకయ్యను క్యాంపు కార్యాలయంలో టేకులపల్లి మండల పీఆర్‌టియు సంఘం ఉపాధ్యాయులు మంగళవారం శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలుపరుస్తూ, ప్రతి నెల క్రమం తప్పకుండా 1వ తేదీన రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ జీతాలు ఇవ్వాలని,సిపిఎస్ ను రద్దు చేయాలని,317 జివో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. 40% ఫిట్మెంట్తో కూడిన పి ఆర్ సి ఇవ్వాలని, ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న 3డిఎ లతో పాటు, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వీలైనంత త్వరగా క్లియర్ చేయాలని, ఐటీడీఏ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టడంతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం టేకులపల్లి మండల అధ్యక్షులు జి. మోతిలాల్ జిల్లా అసోసియేట్ అద్యక్షులు పి.నర్సయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్, బి. రమేశ్ బాబు,కె.ప్రసాద్. బి.బాలు, విజయనిర్మల, బి. మోహన్, బి మంగి లాల్, బి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులు తనిఖీ చేసిన ఎంపీడీవో

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ) – మండలపరిధిలోని బేతంపూడి గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, తెలంగాణకు హరితహారం నర్సరీ మొక్కల పెంపకం కొరకు ఏర్పాటు చేస్తున్న నర్సరీని టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట వీరబాబు మంగళవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా బ్యాగులు నింపుట, విత్తనాలు నాటేకార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్, టి ఏ చాంద్మల్,ఎప్. ఎ.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**– భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి ..**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని భద్రాచలం పట్టణ సిఐ నాగరాజు రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరి ఎంటి వద్ద వారే ప్రశాంతమైన వాతావారణంలోనే వారి వారి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు. ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో వచ్చే తప్పుడు ప్రచారాలపై స్పందించరాదన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని స్పష్టం చేశారు. ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా అర్ధరాత్రి సమయంలో కేక్ కటింగ్ చేసి, బైక్ ర్యాలీ లు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పుట్టిన వేడుకల పేరుతో రాత్రి సమయంలో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను ప్రమాదకరం నడిపి, ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా సహించమన్నారు. ఏ కార్యక్రమం ఉన్నా ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని, పట్టణ ప్రజల శాంతి భద్రతలే ముఖ్యమని సిఐ పేర్కొన్నారు.

## ఖమ్మం పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏరియా జిఎం ఆనంద్

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మంగళవారం నాడు ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఉసిరికాయల పల్లి లో గల సోలార్ ప్లాంట్ గురించి వారికి వివరించారు. అదేవిధంగా సింగరేణి సంస్థ యొక్క ఆస్తుల పరిరక్షణకు తమ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. దీనికి పోలీస్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇంటిలిజెన్స్ గార్డ్ సాంబయ్య, కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు కావలసిన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తా

**– ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలుపొంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన కూనంనేని సాంబశివరావుని ఆయన నివాసంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు పి.కాశీ హుస్సేన్ (జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్), ఇ .మొగిలి (జిల్లా టైక్వాండో అసోసియేషన్), కే. కృష్ణారావు (జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ) వారి ఆధ్వర్యంలో పలువురు క్రీడా సంఘాల కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో 25 క్రీడాంశాలలో వేలాదిమంది ప్రతిభవంతులైన క్రీడాకారులు ఉన్నారని ఇందులో జాతీయ, అంతర్జాతీయ, ఆసియా క్రీడలలో సైతం పాల్గొనీ పథకాలు గెలుపొందిన క్రీడాకారులు ఉన్నారని క్రీడా మైదానాలు, శిక్షణ కేంద్రాలు, శిక్షణ సామాగ్రి పలు రకాల అవసరాలు క్రీడాకారులకు కావలసిన అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తే కొత్తగూడెం నుండి అంతర్జాతీయ స్థాయిలో కూడా పతకాలు గెలుపు పొందుతారని క్రీడా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే కి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ క్రీడా కారులకు కావలసిన అన్ని రకాల అవసరతలను గుర్తించి వారికి కావలసిన తగు సౌకర్యాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు.ఐ.ఆదినారాయణ, ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి భూపేష్ కుమార్, జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధి కే.సదానందం, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.నిహారిక పలువురు కోచ్లు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మోరంపల్లి బంజర లో ఎమ్మెల్యే పాయంకు ఘన స్వాగతం



## -ఆలయాలలో ప్రత్యేక పూజలు

బూర్గంపాడు, సూర్య( మేజర్న్యూస్) - మండలపరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రజలు, పార్టీ కార్యక ర్తలు, నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలి కారు. మండల పరిధిలోని మణుగూరు క్రాస్ రోడ్‌లో గల శ్రీలక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో మర్రికుంట గ్రామంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు మంగళ హారతులు పలుకుతూ, పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తొలిసారిగా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజరకు పాయం వెంకటేశ్వర్లు విచ్చే యడంతో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. మర్రికుంట గ్రామం నుంచి మోరంపల్లి బంజర గ్రామంలోని పురవీధుల్లో ఓపెన్ టాప్ జీపుపై ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు ప్రజలకు అభివాదం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలను,పార్టీ కార్యకర్తలను, నాయకులను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, అభివృద్ధి చేసి చూపెడతానని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మోరంపల్లి బంజర్ లో ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజలందరికీ తాను రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మోరంపల్లిబంజరలోని రామాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం మోరంపల్లి బంజరులో నూతనంగా నిర్మించిన శ్రీవెంకటేశ్వర ఫంక్షన్ హాలును ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ, శ్రీవెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నిర్వాహకులు వీరంరెడ్డి వెంకట రెడ్డి,



పీసీసీ సభ్యులు తాళ్ళూరి చక్రవర్తి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మోరం పల్లి బంజర గ్రామ ఉప సర్పంచ్ కైపు లక్ష్మి నారా యణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, బెల్లంకొండ రామారావు, వీరంరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పరిపాలన సాగిద్దాం

-ప్రభుత్వ పాలనలో అధికారుల ది గొప్ప పాత్ర
-నియోజకవర్గ పాలనలో పెద్దన్న పాత్ర పోషిస్తా.
- అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తా
-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)** - నిబద్ధతతో పరిపాలన సాగిద్దామని, ప్రభుత్వ పాలనలో అధికారుల ది గొప్ప పాత్ర అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పట్టణంలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయా శాఖల అధికారులు నూతనంగా శాసనసభ్యునిగా ఎన్నికైన సాంబశివరావు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం రెండు పట్టణాలు ఐదు మండలాలుగా ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు తమ కార్యకలాపాలను నిర్వహించాలని కోరారు. నియోజకవర్గం రానున్న కాలంలో పెద్ద పారిశ్రామిక ప్రాంతంగా విరజిల్లాలని అన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పుటకు అనువైన ప్రాంతాలను గుర్తించి పరిశ్రమలు నెలకొల్పుటకు ప్రభుత్వంతో



సంప్రదింపులు జరుపుతానన్నారు. పాల్వంచ పట్టణ మునిసిపల్ ఎన్నికలు జరగక నేటికీ 21 సంవత్సరాల కాలం పూర్తయిందని, పాల్వంచ మునిసిపల్ ఎన్నికలు త్వరలో జరుగుటకు అధికారులు న్యాయపరమైన సలహాలు సూచనలు ఇస్తూ ఎన్నికలు జరిగే విధంగా కృషి చేయాలని చెప్పారు. నియోజకవర్గంలో నిలిచిపోయిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను అతి త్వరలో పున ప్రారంభించి ప్రాంత అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ ప్రాంత ప్రజలు తనపై విశ్వసనీయతను ఉంచి జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలనను నియోజకవర్గ ప్రజలకు అందిస్తానని అన్నారు. ఈ ప్రాంతలో కొత్త బొగ్గు బావులను పరిశ్రమలను పాల్వంచలోని స్పాంజ్ ఇలాంటి పరిశ్రమలను పునరుద్ధరించి నిరుద్యోగులకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలను



కల్పిస్తానన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వంలోని పెద్దలతో సంప్రదింపులు జరిపి తీసుకొస్తానన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చుటలో ప్రభుత్వ అధికారులు ముందంజలో ఉండాలని కోరారు. ప్రజా సమస్యలు వాటిని పరిష్కరించుట కొరకు నియోజకవర్గ అధికారులతో కలసి వారంలో ఒకరోజు తానే స్వయంగా ప్రజా సమస్యల పరిష్కారానికి హాజరవుతానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డి సి వై ఎం వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీత, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నాగ సీతారాములు, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ సోనా, చుంచుపల్లి ఎంపీపీ శాంతి, సిపిఐ కౌన్సిలర్లు, మండల కార్యదర్శులు, ఎంపిటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చదరంగంలో ఆల్ ఇండియా యూనివర్సిటీకి ప్రియదర్శిని విద్యార్థి ఎంపిక

కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఈనెల 18న వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో జరిగిన చదరంగం పోటీలో స్థానిక ప్రియదర్శిని కళాశాల విద్యార్థి బీఎస్సీ ద్వితీయ సంవత్సరంచదువుతున్న గణేష్ యూనివర్సిటీలో ప్రథమ స్థానంలో నిలిచి ఆలిండియా యూనివర్సిటీకి ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో కళాశాల డైరెక్టర్ రామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా ప్రత్యేకంగా అభినందించారు. చెన్నైలో జరిగే ఆలిండియా యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి కాకతీయ యూనివర్సిటీకి, చదువుతున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పి.డి కాశిమల్ల రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళలకు దీపాలంకరణ పోటీలు



ఇల్లందు, సూర్య(మేజర్న్యూస్)-ఈనెల 23న జరగనన్న సింగరేణి దినోత్సవం సందర్భంగా సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు, ఉద్యోగుల కుటుంబ మహిళలకు, సేవాసమితి సభ్యులకు దీపాలంకరణ పోటీలను స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ హాజరై మాట్లాడుతూ సింగరేణి సంస్థ మహిళా ఉద్యోగులకు, ఉద్యోగుల కుటుంబాల మహిళలు తమ రోజువారి పనుల ఒత్తిడి లనుండి సేదతీరుటకు మానసికంగా, ఆరోగ్యంగా ఉండడానికి వివిధరకాల ఆటల పోటీలను నిర్వహిస్తుందనీ అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 23 నిర్వహించే సింగరేణి దినోత్సవం వేడుకలోబహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.జి.ఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, పాఠశాల హెడ్మాస్టర్ టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సంఘాల సుధాకర్, బొద్దుల శ్రీనివాసరావు, సేవా సమితి సెక్రటరీ కే. విజయ, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ బి.కోట సాంబయ్య, కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ ఏ.కిషోర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు

-మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - పట్టణంలోని ఇల్లందులపాడులో మంచినీటి చెరువులో చెత్తను వేయకుండా చేపలు పట్టకుండా చెరువు కట్ట చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం మంచినీటి చెరువు చుట్టూ జరుగుతున్న ఫెన్సింగ్ పనులను చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు మంచినీటి చెరువు కట్టకు రక్షణ కల్పించేందుకు ఇల్లందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో డిఎంఎఫ్టి నిధుల ద్వారా ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించామని,ఫెన్సింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. చెరువు కట్ట మంచినీటి చెరువు అయినందున ఎలాంటి వాటి వల్ల కలుషితం కాకుండా ఉండేందుకు ఫెన్సింగ్ నిర్మిస్తున్నామని తెలిపారు. పనులు శరవేగంగా జరుగుతున్నాయని నాణ్యత విషయంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ శంకర్, వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# పిడమర్తి రవి ఆధ్వర్యంలో పార్లమెంటు చట్టసభలలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో ధర్నా

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

పార్లమెంటు చట్టసభలలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీ జంతర మతర దగ్గర ధర్నా కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ మొట్టమొదటి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ( మాజీ ) డాక్టర్ పిడమర్తి రవి పిలుపుమేరకు ఖమ్మం మాదిగ జే ఏ సి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ, సుమారుగా 28 సంవత్సరాల నుండి మాదిగలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య రిజర్వేషన్ పోరాటాల ద్వారా ఎన్నో సాధించుకున్న తెలంగాణ ఉద్యమంలో కీలకమైన పాత్ర వహించిన మాదిగ జాతి బిడ్డలు తెలంగాణ సాధనలో భాగస్వాములైనారని, మాదిగలకు రిజర్వేషన్ 12శాతం ఏర్పాటు చేయాలని కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావడంలో నిరంకుశమైన సంకల్పంతో ఢిల్లీ దాకా చేరుకున్న మాదిగ మాదిగ ఉపకులాల సంఘ నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు .ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల లో తక్షణమే మాదిగ రిజర్వేషన్ 12శాతం బిల్లును ఆమోదం చేసి మాదిగల చిరకాల వాంఛ నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు , తెలంగాణ మొట్టమొదటి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ( మాజీ ) డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు .2008 ఉష మెహ్రా కమిటీ ఆనాడే మాదిగల కోరిక న్యాయ బద్ధమైనదని నివేదిక అందించినారని అంతకుముందు జస్టిస్ రామచంద్రరావు కమిటీ కూడా మాదిగల పోరాటం రిజర్వేషన్లు సరైనవే అని పలుమార్లు వారి కమిటీ ద్వారా కేంద్రానికి నివేదిక సమర్పించినారకానీ నేటి వరకు కూడా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తుందని



దుయ్యబట్టారు . ఎన్నికల సమయంలో మందకృష్ణ మాదిగను ఒక బొమ్మలాగా అడ్డుపెట్టుకొని తెలంగాణ ప్రాంతంలో ఓట్లు లబ్ధి పొందటానికి ముందుకు వచ్చిన బిజెపి ఆనాడు పార్లమెంటు ఎన్నికల ముందు మేము వచ్చిన 100 రోజుల్లోనే మాదిగల రిజర్వేషన్ బిల్లుని ప్రవేశపెట్టి ఆమోదిస్తామని చెప్పిన బిజెపి ఈనాటి వరకు కూడా ఆ హామీని నెరవేర్చలేక పోయిందని అటువంటి బిజెపికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మాదిగ మాదిగ ఉపకులాల ఓట్ల ద్వారా సరైన బుద్ధి చెప్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు నెమలి కిషోర్ కుమార్ , ఖమ్మం జిల్లా తెలంగాణ మాదిగ జేఏసీ ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ మాదిగ , ఖమ్మం టౌన్ అధ్యక్షులు కొత్తపల్లి మనోహర్ , సీనియర్ నాయకులు ఆదూరి రవి , ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు కొమ్ము విజేత , నామవరపు ఈశ్వర్ , తోళ్ల రాకేష్ చంద్ర , మొగులూరు వెంకట్ లాల్ , వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోండి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఓటరు నమోదు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని నేల కొండపల్లి తహశీల్దార్ అనురాధబాయి సూచించారు.మండల కేంద్రంలోని రైతు వేదిక లో బూత్ లెవల్ అధికారులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జనవరి 2024 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు.ఈ నెల 20 నుంచి మార్పులు, చేర్పులకు అవకాశం ఉన్నందున్న వినియోగించుకోవాలని సూచించారు. శని, ఆదివారాలలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామాలలో బీఎల్ వో లు ఓటు నమోదు పై విస్తుతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఓటు యెక్క ఆవశ్యకత ను తెలియజేయాలని సూచించారు. విధులు పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. బీఎల్ వో లకు ట్రైనర్ పెద్ది జగన్నాధం పలు సూచనలుసలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, సింగు పాల్గొన్నారు..

# మార్చురీ సేవలు వినియోగంలోకి తీసుకరావాలి

**-ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించాలి**

**-వైద్య విధాన పరిషత్ సూపరిండెంట్ బీ.వెంకటేశ్వర్లు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక హాస్పిటల్ లో నూతనంగా నిర్మించిన మార్చురీ సేవలు వినియోగంలోకి తీసుకరావాలని వైద్య విధాన పరిషత్ సూపరిండెంట్ బీ.వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం స్థానిక సామాజిక ప్రభుత్వ హాస్పిటల్ లో ఆకస్మికంగా తనీఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలిం చారు. రోగులను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనం తరం సిబ్బంది తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఇక నుంచి నేలకొండపల్లి లో మార్చురీ సేవలు కూడ వినియోగింలోకి వచ్చేలా వెంటనే చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు.అందుకు తగిన ఏర్పాటు ను శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడికి అవసరమైన వైద్యులు,సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని పేర్కొ న్నారు.పరిసర ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు కార్యచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కేసును ఖమ్మం రిఫర్ చేయకుండా సాధ్యమైన వరకు ఇక్కడే వైద్య సేవలు అందించేలా చూడాలని అన్నారు. తప్పని పరిస్థితిలో మాత్రమే రెఫర్ చేయాలని ఆదేశించారు.ఈ కార్య్రకమంలో వైద్యాధికారి డాక్టర్ కె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదేమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన

**-మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

**-నాచేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ ముత్తినేని వీరయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన కంచుమర్తి ఆదేమ్మ మృతదేహాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాచేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాప సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులను సందర్శించి సంతాప సానుభూతిని తెలియజేసిన వారిలో నాచేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు రేగళ్ల రవి,మాజీ ఎంపీటీసీ మక్తాల రామకృష్ణ,మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాథ్,ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు గట్టిగొండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రబీ పంట సాగు నెల రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం (సూర్య బ్యూరో)**

రబీ పంట సాగు మెలకువలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించి, మెరుగైన ఫలితాలు సాధించేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులతో రబి 2023-24 పంట పెట్టుబడి ఆర్థిక సహాయం, రైతుభీమా, మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్ష ఫలితాల కార్డుల అందజేత, పంటల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా స్థాయి మొదలు, డివిజన్, మండల, క్లస్టర్ స్థాయిలో అధికారులు పూర్తి సమన్వయంతో రైతులకు పంట సాగు విధానంపై ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల కనుగుణంగా విధి విధానాలు తెలియజేయాలన్నారు. పామాయిల్ సాగు లాభసాటిదని, పామాయిల్ సాగు విస్తరణ లక్ష్యాల కనుగుణంగా రైతులకు అవగాహన కల్పించి, ఎక్కువ విస్తీర్ణంలో పామాయిల్ సాగుకు ప్రోత్సహించాలన్నారు. రైతు



వేదికల్లో నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పంటసాగు మెలకువలు, క్రమపద్ధతిలో క్రిమిసంహారక ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించి, ప్రతి క్లస్టర్ పరిధిలోని విస్తరణ అధికారులు అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందించి తమ క్లస్టర్ పరిధిలో రైతులను చైతన్యవంతులను చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ సాంకేతిక విభాగం సహాయ సంచాలకులు సరిత, శ్రీనివాస్‌రెడ్డి, ఉద్యానవన శాఖ ఏడి అనిత, ఏడిఏలు, ఏఓలు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులపై చలి పులి పంజా!

**హైదరాబాద్:-సూర్య మేజర్ న్యూస్**

చలి తీవ్రత పెరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.ఈ పరిస్థితి వృద్ధుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పెద్దల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండడమే దీనికి కారణం. 60 ఏళ్లు దాటిన వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. అధిక రక్తపోటు, మధుమేహం తదితర దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి చలి కారణంగా ఇతర ఇన్‌ఫెక్షన్లు సోకితే.. పలు సమస్యలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ కాలంలో శరీరంలోని రక్తనాళాలు సంకోచించడంతో ముప్పు పెరుగుతుంది. రక్తనాళాల్లో చిన్న చిన్న బ్లాకులు ఉంటే.. ప్రసరణలో అడ్డంకుల కారణంగా గుండె, మెదడుకు సరఫరా ఆగిపోయి గుండెపోటు లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. చలి ఎక్కువగా ఉండే తెల్లవారుజాము సమయంలోనే ఎక్కువ మంది వీటికి గురవుతుంటారు. వచ్చే జనవరి, ఫిబ్రవరి నెలల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున పలు జాగ్రత్తలు తీసుకోవాలని, శీతల వాతావరణంలో వృద్ధులు బయటకు వెళ్లకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# ఖమ్మం జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాద్ తొలి మేయర్



**– ప్రముఖ పాత్రికేయులు కీ"శే" కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 56వ వర్ధంతి వేడుకలు**

**ఖమ్మం సూర్య ప్రతినిధి**

నగరంలో ముదిరాజ్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 56వ వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం వారు మాట్లాడుతూ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 100 సంవత్సరాల క్రితమే ముదిరాజ్ సభను ఏర్పాటు చేసి అన్ని కుల సంఘాలను చైతన్యపరిచి ప్రేరోపించారని తెలిపారు. వారు హైదరాబాదులో తొలి మేయర్ గా ఉండి హైదరాబాద్ పట్న మాస్టర్ ప్లాన్ ను వారి హయంలోనే రూపకల్పన చేశారని, ఆ సందర్భంగా ఆనాటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూని ఆహ్వానించడం జరిగిందని అన్నారు . కీర్తిశేషులు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ గొప్ప అభ్యుదయ వాది మరియు ప్రముఖ పాత్రికేయులు. ఆనాడే మహిళల విద్యాకై హైదరాబాద్లో హిందీ కావ్య పాఠశాలను నిర్మించారని పేర్కొన్నారు . అలాంటి మహానుభావుడు వర్ధంతి వేడుకల్లో పాల్గొనడం సంతోష్ కరంగా ఉందని పిట్టల వెంకట నరసయ్య అన్నారు. ఖమ్మం జిల్లాకు త్రిముఖులైన మంత్రులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు, రెవెన్యూ, పౌర సంబంధాల ముఖ్యమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాకు వన్నెతెచ్చే మంత్రులను ఇవ్వడం పట్ల కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ముదిరాజ్ ల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అత్యధిక మెజార్టీతో గెలిచిన టువంటి ముదిరాజ్ ముద్దు బిడ్డ వాకిటి శ్రీహరి ముదిరాజుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ముదిరాజుల తరపున కోరారు . కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను బీసీడి నుండి బీసీఏలోకి మారుస్తామని ఎన్నికల మ్యాన్ పోస్టులలో పొందపరచిన వాగ్దానాని వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వానికి ముదిరాజుల తరపున విన్నవించుకున్నారు . ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గోల్కొండ అంజయ్య ముదిరాజ్, నార్ల మల్సూర్, ముదిరాజ్, ప్రతనపు రామనాథం ముదిరాజ్, పగడాల మల్లేష్ ముదిరాజ్, గాదే రాంబాబు ముదిరాజ్, చింతల వెంకన్న ముదిరాజ్, పగడాల అనంతరాములు ముదిరాజ్, వీర్ల వెంకన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కోనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి

**– సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**





**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో, ధాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ధాన్య కొనుగోలుకు 231 కేంద్రాలు ప్రతిపాదించి, మంగళవారం నాటికి 226 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. 93 కేంద్రాల్లో కొనుగోళ్లు జరిపినట్లు, ఇప్పటికి 18505.160 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. రైస్ మిల్లుల తనిఖీలు చేపట్టి, సిఎంఆర్ ఎంత, ఇతరాలు ఎంతమేర ఉన్నవి చూడాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, ధాన్య కొనుగోళ్ళను పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ దశలోనూ ఆలస్యం చేయకూడదని, కొన్న ధాన్యాన్ని నమోదులు పూర్తి చేసి, వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆయన తెలిపారు. ఓపిఎంఎస్ నమోదులు త్వరితగతిన పూర్తిచేసి, రైతులకు ధాన్యం డబ్బులు అందేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో ఇదే సమయంలో ఎంతమేర సేకరించింది, ఇప్పుడు ఎంత సేకరించింది పరిశీలన చేసి, తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అదనపు డిఆర్డీవో జయశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షుడిగా కంచర్ల వెంకటేశ్వరావు



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–**

పంచాయతీ వర్కర్ల మండల అధ్యక్షుడిగా కంచర్ల వెంకటేశ్వర్లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వివరాలు లోకి వెళ్తే మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న కార్మికులందరూ కలిసి రేజర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసుకొని విధులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించుకున్నారు. అనంతరం పంచాయతీ కార్మికుల సంఘ సభ్యులు అందరూ కలిసి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ మండల అధ్యక్షుడిగా కంచర్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కన్నేపోగు శివ, మండల కార్యదర్శిగా భూక్య ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కంచేపోగు మాట్లాడుతూ సంఘ సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కార దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.తనపై నమ్మకం ఉంచి ఉన్నత బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# వైద్యసహాయం అందించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో)**

ఖమ్మం పట్టణానికి చెందిన నిరు పేద కుటుంబం ఆరోగ్యం బాగా లేక చికిత్స కోసం నిమ్స్ఆసుపత్రి హైదరాబాద్లో చేరారు. వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సంప్రదించడంతో వారు వెంటనే స్పందించారు. మంత్రి చొరవతో 2.5 లక్షల రూపాయలు ఎల్. ఓ.సి ద్వార మంజూరీ చేయించారు.మంత్రి తనయుడు తుమ్మల యుగందర్ వారికి చెక్కును అందజేశారు

# పోగొట్టుకున్న మొబైల్‌ను కనిపెట్టిన పోలీసులు



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–**

సెంట్రల్ ఇంక్యుమెంట్ ఐడెంటి రిజిస్టర్ అను సాంకేతిక పరిజ్ఞానంతో వేల రూపాయల విలువచేసే సెల్ ఫోన్ ను తల్లాడ పోలీసులు మంగళ వారం కను గొన్నారు. సందర్భంగా ఎస్.ఐ. సురేష్ మీడియా సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. సుమారు 6 నెలల క్రితం తల్లాడకు చెందిన నాగపురి ప్రభాకర్ అనే వ్యక్తి ప్రయాణ సమయంలో తన మొబైల్ను పోగొట్టు కొని,వెంటనే మొబైల్ పోయిందని స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ చేసుకొన్న పోలీసులు,తమ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ (సీఈఐ ఆర్)అనే సాంకేతిక పరిజ్ఞానంతో మొబైల్ ను కనిపెట్టి, బాధితుడు ప్రభాకర్కు స్థానిక స్టేషన్లో అందజేయడం జరిగిందని ఎస్.ఐ.తెలిపాడు.

## కూరగాయల రిటైర్డ్ మార్కెట్ యూనియన్

### రిక్షా కార్మికుని కుటుంబానికి –రూ:50,000 –ఆర్థిక సహాయం



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)**

మధ్యల ఉపేందర్ భార్య వసంత కుమారులు సంతోష్ రాజేష్ రిటైల్ కూరగాయల మార్కెట్లో హమాలీ లో పని చేస్తూ ఆక్సిడెంట్ లో వారం క్రితం చనిపోవడం జరిగింది రిటైర్డ్ మార్కెట్ యూనియన్ ప్రెసిడెంట్ ఎండి ఫజల్ ఆధ్వర్యంలో పదివేల10,000 ఆర్థిక సహాయం యూనియన్ తరపున 24000 రూపాయలు రిక్షా కార్మికులు 16 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది మార్కెట్లో ఎవరికి ఇబ్బంది వచ్చినా ఆదుకోవడానికి ప్రతి కార్మికుడు అండగా ఉంటాడని యూనియన్ వాళ్ళు తెలియజేసినారు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు జరుగుతాయని వాళ్ళు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, బోయినపల్లి కొండలరావు, శెట్టి నాగేశ్వరరావు, ముంతా వెంకటేశ్వరరావు, జానీ మియా, ఆనందరావు, కేతనబోయిన నాగేశ్వరరావు, వై వీరభద్రం, సిహెచ్ నాగమణి, రాంరెడ్డి, శేఖర్, కే .సురేష్ రిక్షా కార్మికుల కమిటీ యూనియన్ నాయకులు బీరప్ప, స్వామి, ప్రభాకర్, భాష, నరసింహ, ఉప్పలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాల బాలికలకు దంత పరీక్షలు

**అరుణోదయ మెరిట్ స్కూల్లో హెల్త్ క్యాంప్.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం వియ్యం బంజర్ అరుణోదయ మెరిట్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. విజయలక్ష్మి మెడికల్ డిస్ట్రిబ్యూటర్ యాక్టో ఫార్మా, ఎమర్ ఫార్మా రామకృష్ణ, బి.శంకర్, ఆధ్వర్యంలో లక్ష్మి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల సత్తుపల్లి దంత వైద్య నిపుణులు నూతల కంటి పెద్దిరాజు అరుణోదయ మెరిట్ స్కూల్లో ఉచిత వైద్య క్యాంప్ నిర్వహించి బాల బాలికలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పిల్లలు దంతా లను ప్రతిరోజు శుభ్రం చేసుకొని పరిరక్షించుకోవాలని సూచించారు. దంత క్షయం, దంతాలకు సంభవించే వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ పాఠశాల డైరెక్టర్ శ్రీను నాయక్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం భట్టి ని కలిసిన ఎన్ఆర్ఐ ప్రతినిధులు

**వచ్చే ఏడాది మే 24 నుంచి 26 వరకు అమెరికాలో జరిగే తెలంగాణ అమెరికా తెలుగు సంఘం మహాసభలకు రావాలని విజ్ఞప్తి ఈనెల 23న రవీంద్రభారతిలో జరిగే సేవా డేస్ కార్యక్రమానికి ఆహ్వానం**



మధిర :సూర్య (మేజర్ న్యూస్) మధిర నియోజకవర్గ శాసనసభ్యులుగా అఖండ మెజారిటీతో ఎంపికై డిప్యూటీ సీఎం గా బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్క మల్లు ని ఈనెల 23న సాయంత్రం రవీంద్రభారతిలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో జరిగే సేవ డేస్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ... ఆ సంఘం సభ్యులు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కలిసి ఆహ్వానించారు. డిసెంబర్ 10 నుంచి 23 వరకు రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల గురించి వారు డిప్యూటీ సీఎంకు వివరించారు. వరంగల్ లో 38 కంపెనీల సహకారంతో జాబ్ మేళా నిర్వహించగా 16,000 మంది హాజరయ్యారని ఇందులో 1500 మంది నిరుద్యోగులను ఎంపిక చేసామని చెప్పారు. అదే విధంగా 2024 మే 24 నుంచి 26 వరకు అమెరికాలోని వాషింగ్టన్ లో నిర్వహించే తెలంగాణ అమెరికా తెలుగు సంఘం మహాసభలకు కూడా రావాలని విజ్ఞప్తి చేశారు.

## రామ జన్మభూమి నుండి చేరుకున్న పూజాక్షింతలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



అయోధ్య నగరంలోని రామ జన్మభూమి నుండి అక్షింతలు వియం బంజర్ గ్రామానికి చేరుకున్నాయి. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య వారి నుండి వివిం బంజర అభయాంజనేయ స్వామి దేవస్థానమునకు మంగళవారం పూజా అక్షంతుల కలశము నివేదన పత్రములు రామ మందిర నిర్మాణప్రతిలు అభయాంజనేయ స్వామి ఆలయానికి చేర్చారు. శ్రీరామ భక్తులు, గ్రామస్తులు హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో అక్షింతల కలశానికి భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు. జనవరి 1వ తారీకు నుండి 15వ తారీఖు వరకు గ్రామ గ్రామాన పూజాక్షింతలు పంపిణీ జరుగుతుందని జన జాగరణ కార్యక్రమంలో భాగంగా ముందుగా మన మండలంలోని ఆంజనేయస్వామి దేవాలయమునకు అక్షింతలు పంపించడం జరిగిందని రాష్ట్రీయ స్వయంసేవక్ భాగ ప్రముఖులు సూరి శివరామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంగా గిరిజపతిరావు ఆలయ కమిటీ సభ్యులు సాంబశివరావు, వంగ సురేష్,వంగ షణ్ముఖ, లైబ్రరీ సత్యనారాయణ, బజ్జూరు నాగేశ్వరరావు, గోదా శ్రీనివాసరావు, చెక్కి లాల వంశీ, బర్జూరి వంశీ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## సెమి క్రిస్మస్ వేడుకలకు హాజరైన పసుమర్తి చంద్రరావు , ఎంపీటీసీ కొండూరి

**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (19) :**

పట్టణ పరిధి శాంతినగర్ లోని యూ ఈ యం చర్చ్ సభ్యులు నిర్వహించిన సెమిక్రిస్మస్ వేడుకలకు టి సి సి అధ్యక్షులు బిషప్ సుదర్శనం ,నాయకులు పసుమర్తి చందర్ రావు ఎంపీటీసీ కొండూరి కిరణ్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి క్రిష్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియ చేశారు.ప్రజలందరూ యేసుక్రీస్తు సూచించిన మార్గము లో ప్రేమ,శాంతి,సమాధానం కలిగి జీవించాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహుకులు రెవరెండ్ మానుకొండ కిరణ్ కుమార్ , సంఘ పెద్దలు మాతిపోగు రమేష్,సతీష్,పు ల్లయ్య,వెంకటేశ్వర్లు, దావీదు శాంతినగర్ ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్డెక్కిన ఆటో డ్రైవర్లు...

**జిల్లా సరిహద్దు వంతెన పై రాస్తారాకో**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం తమ పాలిట శాపంగా మారిందని.. ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం జిల్లా సరిహద్దు గ్రామమైన పైనంపల్లి బ్రిడ్జి పై రాస్తారాకో నిర్వహించారు.బ్రిడ్జి పై ఆటోలను అడ్డంగా నిలిపి కోదాడ-ఖమ్మం రహదారి పై నిరసన తెలిపారు.దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధి చాట్ల వాసు మాట్లాడారు.... ఉచిత ప్రయాణంతో మహిళలు బస్సులు ఎక్కటం వలన తమకు గిరాకి లేకుండా పోయిందని అన్నారు.కిరాయిలు కట్టలేక,ఆటో ఫైనాన్స్ వేధింపులు భరించలేక ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు కుటుంబ పోషణ కూడ భారంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కావునా ప్రభుత్వం ఆటో వారికి కూడా ప్రత్యమయం కల్పించాలని కోరారు. వాళ్లు ఆదుకోకపోతే పరిస్థితులు దారుణంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఉపేందర్,నరసింహారావు,తిరపయ్య,నాగులు, ఇస్మాయిల్,రామకృష్ణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన మచ్చా వెంకటేశ్వరరావు



కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (19) మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హైద్రాబాద్ లో తన సెక్రటేరియట్ లో కలిసి తుమ్మలకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మచ్చా వెంట సురేష్,వై, రవి పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీరామ సన్నిధికి పాదయాత్ర



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...శ్రీరామ భక్తులు శ్రీరాముని దర్శించేందుకు భద్రాచలం పాదయాత్ర చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గంపలగూడెం సత్యాలం పాడు గ్రామానికి చెందిన 250 మంది శ్రీరామ భక్తులు సీతారాములను ఊరేగిస్తూ భద్రాచలంకు రామచంద్ర మూర్తి దేవాలయానికి బయలుదేరిన పాదయాత్ర మంగళవారం పెనుబల్లి, వియ్యం బంజర్ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా వియ్యం బంజర గ్రామానికి చెందిన శ్రీరామ ఆంజనేయ స్వామి కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. సత్యాలం పాడు ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సత్యాలంపాడు గ్రామం నుండి భద్రాచలంకు పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.

## యస్.బి.ఐ మినీ బ్యాంకు ప్రారంభించిన మేనేజర్ వసంతరాయ్

ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్:- మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం యస్.బి.ఐ మినీ బ్యాంకును బ్రాంచ్ మేనేజర్ వేద. వసంతరాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మినీ బ్యాంకు ద్వారా విత్ డ్రా, మనీ ట్రాన్సేషన్, ఇన్సూరెన్స్ ఏ.పీ ఎస్.బి.వై, ఏ.పీ.జె.జె.వై సౌకర్యాలను ఖాతాదారులు నియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ గోపి, మినీ బ్యాంక్ నిర్వాహకరాలు కర్నాటి.సునీత, గ్రామ పెద్దలు యర్రమల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు డబ్బులు చెల్లించాలి

**-అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలమల్లేష్**
**-ప్రజావాణిలో 300 వందల మంది బాధితులతో కలిసి వినతి.**



**వైరాసూర్యమేజర్ న్యూస్:**తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి, వారిని ఆదుకోవాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలమల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రజాభవన్‌లోని ప్రజావాణిలో సుమారు 300 వందల మంది బాధితులను తీసుకొని అధికారులను కలిసి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలని అర్జీని ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్.బాలమల్లేష్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 1996లో ప్రారంభించబడిందని, అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్లు చేస్తే ఎక్కువ లాభాలు వుంటాయని నమ్మించి, డిపాజిట్లు పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో దాదాపు 5 వేల కోట్ల రూపాయలు వసూళు చేసి కంపెనీలను ప్రారంభించారని, ఆ డబ్బులతో స్థలాలు, రిసార్ట్స్ నిర్మించారని తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం చేతులు ఎత్తివేసిందని విమర్శించారు. బాధితులు ఆందోళన చేయడంతో మేనేజిమెంట్‌ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నదని, తమ కష్టార్జితం నష్టపోయామని, మోసపోయామని కొంత డిపాజిట్‌దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని బాలమల్లేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన నగదు ఐదు వందల కోట్ల రూపాయల వరకు ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తుల విలువ వెయ్యి కోట్లకు పైగా ఉంటాయని వారన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడి ఎనిమిది సంవత్సరాలు గడిచిందని, తెలంగాణలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అనేక మంది ఆత్మహత్యలకు గురైనారని అన్నారు. ఇటీవల కాలంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మెమోరాండం ఇవ్వడంతో మా ప్రభుత్వం నెల రోజులలో వస్తుందని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటిని వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లిస్తామని అన్నారని, అగ్రిగోల్డ్ యాజమాన్యం రియల్ ఎస్టేట్ వెంచర్లలో ప్లాట్ కొనుగోలు చేసినవారికి రిజిస్ట్రేషన్ చేసి ప్లాట్లు అందించాలని రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశామని అన్నారు. ఈ అన్ని విషయాలపై సమగ్ర విచారణ జరిపి అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నల్లబోలు సునీత, కట్లా సతీష్, లక్ష్మీనారాయణ, శివకోటి విశ్వా, సుజాత, కుముద, సత్యనారాయణ, చారి, సంపత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షౌరశాలలకు ఉచిత విద్యుత్ కొనసాగించాలి

**జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం**
**జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు తూముల నాగభూషణం మరియు ప్రధాన కార్యదర్శి ఆలేటి సత్యనారాయణ.**







మధిర :సూర్య (మేజర్ న్యూస్) క్షౌరశాలలకు ఉచిత విద్యుత్తు కొనసాగించాలని నాయి బ్రాహ్మణ జిల్లా సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు తూముల నాగభూషణం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా విద్యుత్ శాఖ వారు నాయి బ్రాహ్మణుల క్షౌరశాలలకు ఉచితంగా కరెంటు ఇవ్వడంలేదని వాపోయారు. నాలుగు నెలలుగా షాపులు బకాయిలు ప్రభుత్వం చెల్లించనందున పెద్ద షాపులకు సుమారు 15 వేల నుండి 20వేల వరకు, చిన్న షాపులకు 4000 నుండి 6000 వరకు బాకీ ఉన్నట్లుగా బిల్లులు వస్తున్నాయన్నారు. ఈ విషయంపై జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిపి నాయి బ్రాహ్మణుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న మంత్రివర్యులను కలవాలని తమకు ఇచ్చిన రాయితీలు యధావిధిగా కొనసాగించి షాపులకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని కోరనున్నట్లు వారు తెలిపారు. క్షౌరశాలలు, ధోబీఘాట్లు, ల్యాండ్రీ షాపులకు ప్రతినెలా 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని నిర్ణయించిన గత ప్రభుత్వం ఈ మేరకు జీవో జారీ చేయడం జరిగిందన్నారు. గిరాకీలు లేక ఇబ్బందులు పడుతున్న నాయీ బ్రాహ్మణుల కష్టాలు తీర్చే నిర్ణయం గత ప్రభుత్వం తీసుకోవడం హర్షించదగినదైన కొద్ది నెలలుగా ప్రభుత్వం విద్యుత్ శాఖకు బకాయిలు కట్టకపోవడం వల్ల విద్యుత్ శాఖ అధికారులు షాపులకు బిల్లులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రస్తుతం తెలంగాణలో కొలువైన కొత్త ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని క్షవరశాలలకు ఉచిత విద్యుత్తును కొనసాగించావిధంగా అధికారులు ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలజిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సత్యనారాయణ ఖమ్మం టౌన్ అధ్యక్షులు నంద్యాల నరసింహారావు, టౌన్ సెక్రెటరీ మాదాల హరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ సత్తుపల్లి రవి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా వాసికి ఐసిఎస్ఎస్ఆర్ పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన డాక్టర్ మాగీ వెంకన్న ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్(ఐసిఎస్ఎస్ఆర్) పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ కు ఎంపికయ్యారు. దీనికి గాను నెలకు రూ.34,500 కాంటిన్జెన్సీ గ్రాంటు కింద మరో రూ.25 వేలు రెండు సంవత్సరాల పాటు వస్తాయి. ఈ స్టడీ ద్వారా ఎంతోమంది ఆర్టిజంతో బాధపడే పిల్లలు మాట్లాడడానికి దోహదపడుతుందని, తద్వారా పిల్లలు వారి తల్లిదండ్రుల బాధల విముక్తికి ఎంతగానో ఉపయోగపడుతుందని డాక్టర్ వెంకన్న పేర్కొంటున్నారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ కే మాధవి పర్యవేక్షణలో జరుగుతుందని వెంకన్న తెలిపారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్టడీస్ నుండి దేశవ్యాప్తంగా వెంకన్న ఒక్కరే ఎంపిక కావడం గమనార్హం.గతంలో వెంకన్న రెండుసార్లు హార్వర్డ్ యూనివర్సిటీ అమెరికాకు ఎంపిక కావడం జరిగింది. అత్యంత కడు నిరుపేదరికాన్ని జయిస్తూ అక్షర ఆయుధంతో ముందుకు పోతూ ఖమ్మం జిల్లాకు ఎంతో పేరు, ప్రఖ్యాతలు తీసుకొస్తున్నందుకు ప్రముఖులు అభినందిస్తున్నారు. ప్రస్తుతం డా.మాగీ వెంకన్న ఉస్మానియా యూనివర్సిటీలోని నిజాం కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ గా పనిచేస్తున్నారు. ఆయన దాదాపు 20 ఆర్టికల్స్ ను అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురించారు. మూడు పుస్తకాలను రాసి ఔరా అనిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

## “ఆదమరిచినమనిషి” కవితకు ప్రసాద్ కు సన్మానం



**వైరాసూర్యమేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా కల్లూరు వీరబ్రహ్మేంద్రనగర్ కు చెందిన సహజకవి సాహితి రత్నాకర్ ముచ్చర వెంట వర ప్రసాదు(సాదు) శ్రీశ్రీ కళావేధిక అంతర్జాతీయ చైర్మన్ శ్రీ కత్రిమండ ప్రతాప్ ,అంతర్జాతీయ కన్వీనర్ శ్రీమతి కొల్లి రమావతి గార్ల ఆధ్వర్యంలో 2023 డిసెంబర్ 16,17 తేదీలోతాడేపల్లిగూడెంలో బుద్ధాల కన్వెన్షన్ హాల్ వేదికపై 30 గంటల 30 నిమిషాలు 30 సెకనుల పాటు జరిగిన ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలలో పాల్గొని ‘ఆదమరిచిన మనిషి’ పై తమ కవితను అద్భుతముగా చదివి, తమ పేరును అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,భారత్ టాలెంట్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ (టియన్ ఏ. బుక్ ఆఫ్ రికార్డ్స్) ఇంటర్నేషనల్ మార్వేల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు కల్చరల్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు ప్రసాదు(సాదు) గారి పేరును నమోదు చేసినట్లు ధృవీకరిస్తూ శ్రీశ్రీ కళావేధిక ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందించారు. %xూా% గుర్తింపు పొందిన ప్రపంచములోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఐనా శ్రీశ్రీ కళావేధిక ద్వారా గతంలో ప్రపంచ తెలుగు సాహితీ సభల ఆధ్వర్యంలో తిరుపతి మెహతి ఆడిటోరియంలో 48గంటల పాటు జరిగిన కార్యక్రమంలో కూడా ప్రపంచ రికార్డ్స్ నందు తమ పేరు నమోదు చేసుకొని అవార్డ్స్ అందుకోవడం జరిగింది. వృత్తి రీత్యా యంవివి. ప్రసాదు కల్లూరు కాకతీయ షుగర్స్ నందు పవర్ డివిజన్ లో పని చేస్తూ వృత్తితో పాటు ప్రవృత్తి గా కథలు కవితలు వ్రాయడం ఓ వ్యాపకంగా చేసుకొని ఎందరో సాహితి ప్రముఖుల ప్రశంసలు అందుకోవడం జరిగినది. గతంలో వివిధ సాహితి సంస్థల వేదికలపై సహజకవి, సాహితి రత్నాకర్ బిరుదులతోపాటు 42 సన్మానాలు,శాలువతో కూడినజ్ఞాపికలు, 163 ప్రసంసాపత్రాలు అందుకొనుట వారి కుటుంబ సమేతంగా సంతోషం వ్యక్తంచేశారు

## రైతులకు విత్తన సరఫరా తెలంగాణ విత్తన రంగ అభివృద్ధి పై మంత్రి తుమ్మల నాగేశ్వర సమీక్షా సమావేశం

ఖమ్మం సూర్య బ్యూరో .వ్యవసాయ, మార్కెటింగ్, సహకార చేనేత ,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విత్తన సరఫరా విత్తన రంగ అభివృద్ధి పై రాష్ట్ర సచివాలయంలో ఉన్నత అధికారులు విత్తన కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి, వ్యవసాయ శాఖ, విత్తన ధ్రువీకరణ సంస్థ విత్తనాభివృద్ధి సంస్థ, వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వచ్చే సీజన్ లో రోజుల్లో రైతులకు విత్తన సరఫరా నాణ్యమైన విత్తన లభ్యత (ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న) పై అధికారులతో సమీక్ష నిర్వహించారు., రైతులకు విత్తన లభ్యతలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులను మరియు విత్తన కంపెనీలను ఆదేశించారు.విత్తన సరఫరాలో తెలంగాణ రైతులకు అధికా ప్రాధాన్యత ఇచ్చి, మిగతా విత్తనాలను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసుకోవాలని కంపెనీలకు సూచించారు., రాష్ట్రంలో నకిలీ విత్తనాల సరఫరా లేకుండా చూడాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నకిలీ విత్తనాల వలన రైతులకు ఏదైనా నష్టం జరిగితే విత్తన కంపెనీలు తగిన నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలీ సూచించారు.ఆదేవిధంగా, తెలంగాణ విత్తన రంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందాని తెలిపారు.



# గుండాలలో ఎయిర్టెల్ సిగ్నల్ అంతరాయం



గుండాల, సూర్య (మేజర్న్యూస్)- గుండాలలో మంగళవారం సాయంత్రం మూడు గంటల నుండి ఎయిర్టెల్ సిగ్నల్ అంతరాయం కలగడంతో వినియోగదారులంతా అవస్థలు పడ్డారు. ఈ మధ్యకాలంలో తరచుగా సిగ్నల్ వీక్ ఉండటంతోపాటు అప్పుడప్పుడు సిగ్నల్ పూర్తిగా బంద్ కావడంతో ఎయిర్టెల్ సిగ్నల్ ని నమ్ముకున్న వినియోగదారులు ఆన్లైన్ సేవలు ఆగిపోతుండడంతో మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలు నిరాశతో వెనుతిరిగి పోతున్నారు. అంతేకాకుండా ఎయిర్టెల్ కస్టమర్ కేర్ కు వినియోగదారులు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా దాటి వేస్తున్నారు. దీంతో కొంతమంది వినియోగదారులు జియో సిగ్నల్ లోకి మారుతున్నారు. ఈ మండలంలో 90 శాతం ఎయిర్టెల్ సిగ్నల్ ని నమ్ముకున్న వినియోగదారులు గత్యంతర లేని పరిస్థితులలో జియో సిగ్నల్ ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఎయిర్టెల్ నెట్వర్క్ వారు సిగ్నల్స్ ను పునరుద్ధరించి వినియోగదారుల ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) - సుజాతనగర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు అయిపోయాయని, నియోజకవర్గానికి ఒకరె ఎమ్మెల్యే ఉంటారని, మనందరం ఒక కుటుంబంల ఉండాలని,పార్టీలను పక్కకు పెట్టి అందరం కలిసి నడుద్దామని సూచించారు. వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి చర్చించాల్సిన అవసరం ఉందని,మద్దతు ధర సరిపడా లేదని, కొనుగోలు చేసేది రాష్ట్ర ప్రభుత్వమే అయిన ధరను నిర్వహించే అధికారం కేంద్రానిదే అని తెలియజేసారు. మద్దతు ధర రైతులకు అనుకూలంగా వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, డి సి ఓ ఎన్. వెంకటేశ్వర్లు సొసైటీ డైరెక్టర్ జగన్, ఎమ్మార్వో శిరీష,ఎంపీడీవో వెంకటలక్ష్మి,ఏవో నర్మదా, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, తెలంగాణ ప్రదేశ్ కమిటీ సభ్యులు నాగ సీతారాములు, ఎంపీటీసీ బత్తుల మానస,పెద్దమల్ల శోభారాణి,మూడు గణేష్, సర్పంచులు సిక కృష్ణవేణి, బండి రమేష్,సొసైటీ డైరెక్టర్లు అమృతారావు, పోటు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి దస్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి శేఖర్, సిపిఐ నాయకులు కుమారి హనుమంతరావు,వేల్పుల భాస్కర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఎన్నికనైనా గెలిపించే సత్తా వున్న నాయకుడు పొంగులేటి

**- డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగిన గెలిపించే సత్తా వున్న నాయకుడు పొంగులేటి అని డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జులను నియమించింది. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని అధిష్టానం ఇంఛార్జిగా బాధ్యతలు అప్పగించింది. ఈ విషయాన్నీ హర్షిస్తూ మంగళవారం పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహంలో స్వీట్లు పంచిపెట్టారు. బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో 9 స్థానాలు గెలిపించడం పొంగులేటికే సాధ్యం అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయనకు అప్పగించిన రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు భట్టు మురళి, పులి సత్యనారాయణ, రవూఫ్, డిష్ నాగేశ్వరరావు, వుండేటి శాంతివర్ధన్, బండి అంబేద్కర్, వజ్జల రాము, బట్టల రాంబాబు, చారి, వన్నాపురం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల రక్షణ హక్కుల సాధన కోసం చక్రంలో సుత్తి గుర్తుని గెలిపించండి-ఐఎఫ్టియు నేతలు.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న ఏడవ ఎన్నికలలో విప్లవ కార్మిక సంఘాలైన గోదావరి లయ బొగ్గు గని కార్మిక సంఘం తెలంగాణ గోదావరి లయ బొగ్గు గాని కార్మిక సంఘం శ్రామిక గోదావరి కార్మిక సంఘం గుర్తు అయినటువంటి చక్రంలో సుత్తి గుర్తును గెలిపించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్,గోదావరి కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్యలు పిలుపునిచ్చారు. ఇల్లెందు మైన్ లో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తలకు సమావేశంలో వారు మాట్లాడుతూ వేతన ఒప్పందాలతో పాటు సింగరేణిలో గని కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు చేసి కార్మికులందరినీ గుర్తింపు పొందిన చరిత్ర విప్లవ కార్మిక సంఘాలకు ఉన్నదన్నారు.సింగరేణిలో 1998లో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో మొదటిసారి కార్పొరేట్ కొత్తగూడెం డివిజన్ లో విజయం సాధించి అనేక కార్మిక హక్కులను కాపాడుకుందని సర్ఫేస్ మైనరు కు,సింగరేణి స్కూల్స్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమించి నిలబడి నిర్బంధాలను ఎదుర్కొని నిలబెట్టుకుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్లను తీసుకొచ్చి సాధించుకున్న కార్మిక హక్కుల్ని మొత్తం కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తుంగలో తొక్కి నల్ల బంగారాన్ని ఆదానీ అంబానీలకు తాకట్టు పెట్టారని వారన్నారు. కార్మికులారా సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం బొగ్గు బావుల ప్రవేశికరణకు వ్యతిరేకంగా కార్పొరేటికరణ వ్యతిరేకంగా ఉద్యోగ భద్రత కోసం వారసత్వ ఉద్యోగాల నియామకం కోసం కార్మికుల ఆదాయపను రద్దు కోసం ఓపెన్ కాస్ట్ రద్దు కోసం నూతన అండర్ గ్రౌండ్స్ ఏర్పాటు కోసం పని భారం తగ్గింపు కోసం కలిసి పోటీ చేస్తున్న విప్లవ కార్మిక సంఘాలైన చక్రంలో సుత్తి గుర్తుపై మీ ఓటు వేసి సింగరేణి కాపాడుకోవాలని వారు తెలియజేశారు.ఈ సమావేశంలో తెలంగాణ గోదావరి బొగ్గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు తెలంగాణ గోదావరి కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భయ్యా వరప్రసాద్,ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం డి రాసుద్దీన్ ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో లారీ ట్రాన్స్పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక





ఇల్లందు, సూర్య ( మెజర్ న్యూస్) - ఇల్లందు డివిజన్ కోల్డ్ ట్రాన్స్పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఆనాటి లక్ష్మయ్య, ప్రెసిడెంట్ గా రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా జెపి ప్రసాద్, జనరల్ సెక్రెటరీగా జే వెంకట్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఈ శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్ మహేష్, ప్రచార కార్యదర్శిగా పిమూర్తి, కోశాధికారిగా ముత్యాల వీరన్న, కమిటీ సభ్యులుగా మున్నా, వెంకన్న, శంకర్ మధు విష్ణు వెంకన్న శేఖర్ రాజు గోపాల్ లు ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షునిగా ఎన్నికైన ఆనాటి లక్ష్మయ్యను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పూలమాలతో సత్కరించారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు నియోజకవర్గంలోను తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి విజయ దుందుభి మోగించిన సందర్భంలో అసెంబ్లీ శాసనసభ సమావేశంలో పాల్గొని ఇల్లెందుకు వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్, ఉపాధ్యక్షులు ఎస్. రాజేష్, ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ పాత్రికేయులకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు (కె.వి) ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శులు ఎస్. నందు, టి శేఖర్, బి శేఖర్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు జి.మహేందర్ రెడ్డి, చాంద్ పాషా, లోకల్ ఛానల్ కే.రవి, ఏ. వెంకటేశ్వర్లు దాస్యం సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# దందాలు చేసే వారిని ప్రజాభవన్ గేటు తాకనివ్వను



**-ఆరు నూరైనా ఆరు గ్యారంటీల హామీని నెరవేర్చుతాం**

**-కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – ఆరు నూరైనా ఆరు గ్యారంటీల హామీని నెరవేర్చుతామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని పినపాక గ్రామంలోని రైతు వేదికలో తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు మంజూరైన 38 కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై చెక్కులు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలలో భాగమైన మహిళల ఉచిత బస్ ప్రయాణం, ఐదు లక్షలున్న ఆరోగ్య శ్రీ కార్డును 10 లక్షలు వరకు పెంచారని అలాగే త్వరలో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ కు ఇప్పుడు ఇస్తున్న నగదుతో పాటు తులం బంగారం కూడా ఇవ్వడం జరుగుతుందని అలాగే 100 రోజుల్లో రూ 500 కి గ్యాస్ సిలిండర్, 5లక్షల ఇందిరమ్మ ఇల్లు, ప్రతి మహిళకు ప్రతినెల రూ 2500, చేయూత కింద 4000 పెన్షన్, చదువుకునే విద్యార్థులకు విద్య భరోసా కార్డు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక దందాలు, అక్రమ దందాలు, భూకబ్జాలు చేసిన ఎవరిని పార్టీలోకి చేర్చుకునే అవకాశం లేదన్నారు. అలాగే ప్రస్తుతం నాయకులు , కార్యకర్తలు కానీ ఏ పథకం కొసమైన డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకొని రావాలని అలాంటి వారిని ప్రజాభవన్ క్యాంపు కార్యాలయం గుమ్మం గేటు కూడా తాకనివ్వనన్నారు. అలాగే తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తని కాపాడుకుంటానన్నారు అనంతరం సీతంపేట, పినపాక లో పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, యూత్ నాయకులు ఆనంద్,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు జెండాను ఎగిరేద్దాం

**-కార్మికుల హక్కులను రక్షించుకుందాం...**

**– ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటెయ్యండి .**

**– సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి బొగ్గు బావుల వద్ద, కార్పొరేట్ ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పిట్ మీటింగ్ ల, గాగేట్ మీటింగులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ లో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా సీఐటీయూ యూనియన్‌నీ గెలిపించాలని, సింగరేణి ప్రైవేటు పరం చేస్తున్న యూనియన్లను ఓడించేందుకు ప్రతి కార్మికుడు సిద్దంగా ఉండాలని కోరారు. ఒక్కసారి సీఐటీయూ నీ గెలిపిస్తే , కార్మికుల సత్తా చాటుతాం అని అన్నారు. పరీక్ష పై ఇన్కమ్ టాక్స్‌ను రద్దు చేయాలని జరుగుతున్న అవినీతి కుంభకోణాలకు అడ్డుకట్ట వేయాలంటే సిఐటియుని గెలిపించాలన్నారు. యాజమాన్యంకు తలొగ్గి, కార్మికుల జీవితాలను తాకట్టు పెట్టే సంఘాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సొంత ఇంటి కల కోసం, సింగరేణిలో జరుగుతున్న అవినీతి కార్యకలపాలని అరికట్టేందుకోసం కృషి చేస్తున్న సిఐటియు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ని గెలిపించాలని కార్మికులను కోరారు . ఇప్పటివరకు అధికారంలో ఉన్న యూనియన్లు కార్మికుల హక్కులు కాలరాసే విధంగా సింగరేణి సంస్థను బొగ్గు బ్లాక్లుగా వేరుచేసి ప్రైవేటుప[illegible]సే పద్ధతికి శ్రీకారం చుట్టాయని అన్నారు. కార్మికులు కష్టపడి తమ రక్తాన్ని చమట చుక్కగా చేసి శ్రమటోడ్చి పనిచేస్తున్న కార్మికులకు అండగా నిరంతరం సిఐటియు నిలబడిందన్నారు. ప్రైవేటీకరణను కార్మికుల హక్కుల కాపాడేందుకు సిఐటియు కృషి చేసిందని గుర్తు చేశారు. వేతన ఒప్పందాల విషయంలో కార్మికులకు న్యాయం చేసే విధంగా జేబీసీసీఐ సమావేశాల్లో గట్టిగా కోట్లాడి హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, నాయకులు వై వెంకటేశ్వరరావు, సురం ఐలయ్య, కర్ల వీరాస్వామి, వెనికమ్మ కే రమేష్ బాబు ,నాజర్, సమ్మయ్య ,రామ్మూర్తి, డి వీరన్న, భూక్య రమేష్, లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22ను వెంటనే అమలు చేయాలి



**– ఏఐటియూసి నాయకుల విజ్ఞప్తి.**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు 2022లో అప్పటి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 22ను ప్రస్తుత ప్రభుత్వం అమలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని తద్వారా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కార్పొరేట్ లోని కాంట్రాక్ట్ కార్మికుల పని ప్రదేశాలలో జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాంట్రాక్ట్ కార్మికులు అరకొర వేతనాలతో తీవ్ర శ్రమ దోపిడీకి గురయ్యారని, ప్రస్తుత ప్రభుత్వం హైకోర్టు తీర్పు ప్రకారం జీవో నెంబర్ 22 అమలకు చర్యలు తీసుకోవాలని,కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని,గత సంవత్సరం ఒప్పందం ప్రకారం పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాస్కర్, విక్రం, గణేష్, లచ్చు, నవీన్, శంకర్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షపాతి సీఐటీయూ కు ఓటు వేసి గెలిపించాలి

**– పి. రాజారావు**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కార్మికుల పక్షపాతి సింగరేణి రక్షణ హక్కుల సాధన కోసం నిజాయితీగా పోరాడే సిఐటియుకు సింగరేణి ఎన్నికలలో సిఐటియుకు ఓటు వేసి గెలిపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రాజారావు అన్నారు. ఇల్లందులో వర్క్ షాప్,సింగరేణి ఆసుపత్రి లలో మంగళవారం పి రాజారావు పాల్గొని మాట్లాడుతూ ఒక నాడు 1లక్షా 18 వేల మంది కార్మికులు ఉన్న సింగరేణి నేడు 39 వేల మంది మాత్రమే ఉన్నారని దీనికి పాలకులే కారణం అని అన్నారు. సింగరేణి సంస్థ ను కాపాడి కార్మికులను పరిరక్షించే దమ్ము సీఐటీయూ కే ఉన్నదని ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు . ఐక్యతా పోరాటం ద్వారా నే బలమైన పాలకుల,యాజమాన్యం మేడలు వంచగలమని అది సీఐటీయూ కే సాధ్యమని,కార్మికుల సొంతింటి కల రామ ద్వారానే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో అబ్బాస్, అబ్దుల్ నబి , తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్, కూకట్ల శంకర్,మన్యం మోహన్ రావు, వరంగంటి రాజ మొగిలి, ఆర్ బీ జే రాజు,తదితరులు పాల్గొన్నారు.

# లేడీస్ క్లబ్ మహిళలకు, ఉద్యోగస్తుల గృహిణులకు ఆటల పోటీలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -సత్తుపల్లి లోని లేడీస్ క్లబ్ మహిళలకు సత్తుపల్లి గెస్ట్ హౌస్‌లో ఉద్యోగస్తుల గృహిణులకు పివి నరసింహారావు కాలనీ లో ఆటల పోటీలు సింగరేణి దినోత్సవ వేడుకలు-2023 పురస్కరించుకొని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా విచ్చేసిన కొత్తగూడెం ఏరియా సేవ ప్రెసిడెంట్ జి. మధురవాణి షాలేం రాజు హాజరై పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన వారికి 23న శనివారం ప్రగతి వనంలో జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగునని, ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మజా రాణి కోటి రెడ్డి, కొ-ఆర్డినేటర్ సాగర్, సత్తుపల్లి లేడీస్ క్లబ్ మహిళలు,పీవీ నరసింహారావు కాలనీ ఉద్యోగస్తుల గృహిణులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూనంనేనిని సన్మానించిన కొత్తగూడెం ఏరియా జిఎం

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన శాసనసభ సభ్యులు ఎన్నికైన కూనంనేని సాంబశివరావు ని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భముగా కొత్తగూడెం ఏరియా లోని పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయుటకు ఏమేమి చర్యలు తీసుకున్నారో మునుముందు ఏమేమి చర్యలు తీసుకోవాలని జిఎం తో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం జీ.వీ.కోటిరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణారెడ్డి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా నాయక్, ఎస్టేట్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు



# ఇండ్లు లేని నిరుపేదలకు సొంతింటి మంజూరు చేయాలి



**పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి వినతి**

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) - కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో గృహలక్ష్మీని పథకం ధ్యారా నిరుపేద మహిళలకు ఇండ్లు ఇస్తారన్న హామీ ప్రకారం పినపాక నియోజకవర్గం పరిధిలో బూర్గంపాడు మండలం, కృష్ణసాగర్ గ్రామ శివారులో చింతాలక్ష్మీనగర్ లో 350 మందికి పైగా ఆదివాసీ, దళిత, ఇతర పేద మహిళలకు ఇండ్లు మంజూరు చేయాలని ప్రగతిశీల మహిళ సంఘం (పిఓడబ్ల్యూ) నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కోరారు. మంగళవారం పిఓడబ్ల్యూ భద్రాచలం డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం శాసన సభ్యులుగా అత్యధిక మెజారిటీతో గెలిచినందుకు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో 17 నెలలుగా పేదల ఇండ్ల కోసం నిరవధికంగా పోరాడుతున్నామని, ఈ దళిత, ఆదివాసి, ఇతర నిరుపేదలకు స్వంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కృష్ణసాగర్ గ్రామ శివారులో చింతాలక్ష్మీనగర్ లో 350 మందికి పైగా ఆదివాసీ, దళిత, ఇతర పేద మహిళలు పిఓడబ్ల్యూ నాయకత్వంలో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని వివరించారు. ఈ ప్రజలు ఇంటి సమస్య గురించి గత ప్రభుత్వానికి, అధికారులకు అనేకమార్లు సమస్య విన్నవించుకున్న పట్టించుకున్న పాపన పోలేదని ఆరోపించారు. ఈ ఇబ్బందులన్నింటిని అధికమిస్తూ ఆదివాసీ, దళిత మహిళలు కృష్ణసాగర్ గ్రామ పంచాయితీ శివారులో "చింతా లక్ష్మీ నగర్" ను నిర్మించుకొని తాత్కాలిక నివాసలను ఏర్పాటు చేసుకున్నారని. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఫారెస్ట్ సిబ్బంది, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఈ గుడిసె వాసులను ఖాళీ చేయాలని లేదంటే క్రిమినల్ కేసులు పెడతామని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. తమకు న్యాయం చేసి ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డేమోక్రసి జిల్లానాయకులు బాణోత్ ఊక్లా నాయక్, ఎస్‌డిఎల్‌సి నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, పిఓడబ్ల్యూ డివిజన్ కార్యదర్శి సున్నం బులక్ష్మి, అధ్యక్షురాలు కొడెం రాధ, సహాయ కార్యదర్శి రాపర్తి లక్ష్మి, బండ్ల కమల, బుర్ర సంధ్య, సభ్యులు కృపారాణి, పరిసిక వేంకట రమణ, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు రవి, పిడిఎస్‌యు జిల్లా నాయకులు ప్రణయ్‌కుమార్, పాల్గొన్నారు.

# ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష జరిమానా

**- అదనపు జిల్లా జడ్జి ఏం.శ్యామ్‌శ్రీ**




కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విదిస్తూ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి (పొక్సో స్పెషల్ జడ్జ్) ఏం.శ్యామ్‌శ్రీ మంగళవారము తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... 2021 జనవరి 30న మైనరు అమ్మాయి ని కిడ్నప్ చేషారని,తన తండ్రీ పిఎస్ భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ వి.వేంకటేశ్వరరావు కేసు నమోదు చేసుకొనగా, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ జి.వినీత్, అప్పటి ఏ.ఎస్.పి. రోహిత్ రాజ్ దర్యాప్తు చేసి పొగర్త రాజేష్ పై కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు అయినదని, రెండేళ్ళ 7 నెలల 26 రోజుల జైలు శిక్ష, 3 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ ఎం.హరిగోపాల్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ భద్రాచలం ఏ.ఎస్.ఐ శశిధర్ సహకరించారు.

# సింగరేణిలో కొత్త బొగ్గు గనులను సాధిస్తాం

**- సింగరేణి హాస్పిటల్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌గా ఆధునికరిస్తాం**
**- సింగరేణిలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తాం**
**- కాగడ గుర్తుపై ఓటు వేసి బిఎంఎస్‌ను గెలిపించండి**
**- బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి**





**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)** - సింగరేణిలో కొత్త బొగ్గుగనులను సాధిస్తామని బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ -బిఎంఎస్ ఆధ్వర్యంలో మణుగూరులో ఎన్నికల సుడిగాలి ప్రచారం లక్ష్మారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలో పికె ఓసి-2, మణుగూరు ఓ‌సి, వర్క్ షాప్‌లలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా హాస్పిటల్, జిఎం ఆఫీస్ లో వ్యక్తిగతంగా డిపార్ట్మెంట్ వారిగా కార్మికులను కలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఏబికెఏంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ, సిపిఆర్ ఎంఎస్ ఎన్.ఇ సభ్యులు పి. మాధవ నాయక్, యూనియన్ ప్రధాన కార్యదర్శి టీ.ఎస్.పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సింగరేణి లో గత ప్రభుత్వము రాజకీయ స్వార్ధ ప్రయోజనం కోసం కొత్త బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొనకపోవడం వలన సింగరేణిలో ప్రస్తుతం ఉన్న బొగ్గు గనుల నిల్వాలు అంతరించిపోతున్నది. కావున రాబోయే కాలంలో ఉన్న ఉద్యోగుల భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వము వెంటనే కొత్త బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొని కొత్త గనులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు హైదరాబాద్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు పంపించడం మూలాన సంస్థ నుండి వందల కోట్లాది రూపాయలు చెల్లిస్తున్నారని, మూడు రిజియన్‌లు అనగా రామగుండం శ్రీరాంపూర్ కొత్తగూడెంలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేయించుటకు బిఎంఎస్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. కార్మికుల పిల్లలకు మెరుగైన విద్య కోసం లక్షల రూపాయలు కార్పొరేట్ స్కూల్స్‌కు చెల్లిస్తున్నారు. కోల్ బెల్ట్ ప్రాంతం నుండి మెరుగైన విద్య కోసం పిల్లలను పట్టణలలో చదివిస్తూ తల్లిదండ్రులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండగట్టుతూ కార్మిక హక్కుల పరిరక్షణకై బిఎంఎస్ కృషి చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సింగరేణిని ఏటీఎంగా మార్చుకొని నిధుల దుర్వినియోగంపై, సింగరేణి చైర్మన్ అక్రమ కొనసాగింపుపై హైకోర్టు ద్వారా పోరాటం చేసిన ఘనత బిఎంఎస్ దేనన్నారు. సింగరేణిలో ఈ నెల 27న జరిగే కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడ గుర్తుపై ఓటు వేసి బిఎంఎస్ గెలిపించాల్సిందిగా కోరారు. సింగరేణి కార్మికులకు 250 గజాల ఇంటి స్థలము మరియు 20 లక్షల వడ్డీ లేని రుణము ఇప్పించుటకు బిఎంఎస్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. కోల్ ఇండియాలో మాదిరిగా సింగరేణిలో కూడా పెర్క్స్ పైన ఇన్కమ్ టాక్స్ ను రియంబర్స్మెంట్ చేసి ఇప్పిసామన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్న రాయాల్టీ టాక్స్ నుండి కార్మికుల ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్ చేయుటకు పోరాటం చేస్తామని తెలిపారు. సింగరేణిలో బదిలీ వర్కర్ విధానం రద్దు చేయిస్తామని, అంతేకాదు దేశవ్యాప్తంగా బొగ్గు గనులలో జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ రద్దుచేసి గౌరవప్రదమైన డెసిగ్నేషన్ అమలు చేయుటకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మెరుగైన క్యాడర్ స్కీమ్ అమలుకై కృషి చేస్తామని, రాబోయే జెబిసిసిఐ 12వ వేతన ఒప్పందాన్ని సకాలంలో కమిటీ ఏర్పాటు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఉపాధ్యక్షులు కిషన్, ఏరియా కార్యదర్శి మల్లికార్జున్, రంజిత్, నరేష్, యోగి, రవీందర్, రాంబాబు, నర్సింగరావు, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# టిబిజికెఎస్ నుండి ఐఎన్‌టియుసిలోకి 50 మంది కార్మికుల చేరిక

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) నుండి 50 మంది కార్మికులు కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘం అయినటువంటి ఐఎన్‌టియు పార్టీలోకి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ ఐఎన్‌టియుసి కండువాను కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. టిబిజికెఎస్ మణుగూరు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి బానోత్ కృష్ణ, టిబిజికెఎస్, కెపియుజి సెఫ్టీ కమిటీ మెంబెర్ హాజీజ్‌అహ్మద్, టిబిజికెఎస్, ఓసి-2 ఏరియా ఇంచార్జ్ మల్లికార్జున్, వీరితో పాటు వైస్ ప్రెసిడెంట్ వి.జాన్, ఎస్.సోమరాజు, సామ శ్రీనివాసరెడ్డి, నామా వెంకటేశ్వరరావు, ఎ.ఎం.చారి, జి.వి నేతృత్వంలో ఐఎన్‌టియు పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గుగని కార్మికులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం

**- పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వరం**

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) - మండలం పరిధిలోని నీరు పేద కుటుంబాలకు, చెందిన ఆడపడుచులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ 36 చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాఘవేంద్ర రెడ్డి అందచేశారు. మంగళవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోరం ను ఘనంగా ఘనంగా సన్మానించిన పిఆర్‌టియు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–అత్యధిక మెజార్టీ తో ఇల్లందు నియోజకవర్గంలో విజయం సాధించిన కోరం కనకయ్యను పిఆర్‌టియు ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీచర్స్ యూనియన్ ఇల్లందు మండల శాఖ అధ్యక్షులు డి.రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు జీతాలు సరైన సమయానికి అందకపోవడంతో ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలుపరుస్తూ ప్రతి నెల క్రమం తప్పకుండా 1వ తేదీన రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ జీతాలు ఇవ్వాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని,317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని,40% ఫిట్మెంట్తో కూడిన పి ఆర్ సి ఇవ్వాలని, ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న 3 డి ఏ లతో పాటు, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వీలైనంత త్వరగా క్లియర్ చేయాలని, అలాగే ఐటీడీఏ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టడంతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్రంలోని సింగరేణి పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులందరికీ 12 నెలల వేతనంతో పాటు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల శాసనసభ్యులు కోరం కనకయ్య సానుకూలంగా స్పందిస్తూ, ఖచ్చితంగా ఈ సమస్యలన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు ఇల్లందు మండల అధ్యక్షులు ది .రమేష్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. నాగేశ్వరరావు , అనిఏమేల్యా , డి.దేవిలాల్ , బి. దేవేందర్, మహేష్ , శ్రీధర్, రాజా గౌడ్, వెంకటేశ్వర్లు, మంతు,ప్రవీణ్ ,సమీనా,జరీనా తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలి



### – కోరం కనకయ్య.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కష్టపడి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం ఇల్లెందులపాడు చెరువు దగ్గరలోని మామిడి తోటలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు తీసుకెళ్లి అందరికీ అందేటట్లు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడ కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యమని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని అన్నారు. ఈ గెలుపు తనది కాదని నియోజకవర్గ ప్రజలందరిది అని ఆయన అన్నారు. తనకొచ్చిన ఓట్ల మెజార్టీ కంటే ఎన్నికల్లో ఇంతకంటే ఎక్కువ ఓట్లు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో రావాలని ఆ విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఐ ఎన్ టి యు సి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం,మాజీ మున్సిపల్ చైర్మన్ యదలపల్లి అనసూర్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, పట్టణ కాంగ్రెస్ నాయకురాలు గోచికొండ శ్రీదేవి, మేదరి నిర్మల, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి, కౌన్సిలర్లు అంకపాక నవీన్ కుమార్, పత్తి స్వప్న, మొగిలి లక్ష్మి, వార రవి, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ



టౌన్ అధ్యక్షులు డానియల్, ప్రధాన కార్యదర్శి ఎండిజాఫర్,పట్టణ నాయకులు పింగళి నరేష్ చంద్ర, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు బత్తుల వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు గోచికొండ శ్రీదేవి, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, మేదరి నిర్మల బత్తుల చెంచమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేనిని సన్మానించిన మొహమ్మద్ దావూద్

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ని స్వగృహం లో 26 వార్డు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ దావూద్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి . హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. 26 వార్డు కాంగ్రెస్ పార్టీ నియర్ కార్యకర్తలు ముఖ్య నేతలు ప్రీతాంబరం, హరి ప్రసాద్ పాసి , వినోద్ కుమార్ పాసి నరసింహారావు , సయ్యద్ షకీల్, సయ్యద్, నదీమ్, మొహమ్మద్ అజీజ్, మహమ్మద్ జాఫర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



## పిల్లి పవన్ ను సన్మానించిన గని మేనేజర్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని వి కే 7 గని లో స్పోర్ట్స్ మ్యాన్ పిల్లి పవన్ ఫిట్టర్ కోల్ ఇండియా లెవల్ లో పవర్ వెయిట్ కాంటీషన్ లో 3వ ప్రైజ్ సాధించి విజయం సందర్భంగా వికే 7 గని మేనేజర్ ఆధ్యర్యంలో సన్మానిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిట్ ఇంజనీర్ గోదావరిశ్రీనివాస్, ఎస్ఓ అభిలాష్, సర్వేఏర్ ఓంప్రకాస్, పిట్ సెక్రెటరీ బోరింగ్ శంకర్, కోటేశ్వేర్ రావు, కుమార్ రావు, సురేష్, ప్రసాద్, వెంకన్న,హెూమ్ డేవిడ్ ఇతర టెక్నీషియన్స అందరు కార్మికుల సమక్షం లో సన్మానిచారు ఈ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ మళ్ళి ఈసారి ఫస్ట్ ప్రైజ్ సాధించి ఏరియా కు మరో పేరు తెచ్చి పెడు తానని అన్నారు.

## సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు.



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు–2023 పురస్కరించుకొని సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. మంగళవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన ఆటలపోటీలను ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ ఆటల పోటీలలో పాసింగ్ ద బాల్, మ్యూజికల్ చైర్, బాంబ్ ఇన్ సిటి తదితర ఆటల పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనటం ద్వారా ఆరోగ్యం కూడా మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు రెండూ కూడా సమానం అని అందరూ కూడా ఈ ఆటల పోటీలలో ఉత్యాహంగా పాల్గొనాలని, ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఈ నెల 23 ప్రకాశం స్టేడియంలో నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ పిఓ టి.శ్రీనివాసరావు, వెల్ఫేర్ పిఏ వరప్రసాద్, స్పోర్ట్స్ కొ–ఆర్డినేటర్ ఫాస్నెట్, సేవా కొ ఆర్డినేటర్ ఎంఏ.షరీఫ్, సేవా సెక్రటరీ మునీల,సేవా కొ ఆర్డినేటర్లు సుజాత, పుష్పలత, మీనాకుమారి, రామాదేవి, హిమబిందు, అరుణ, స్వర్ణలత, దీప, వహిద, సేవాసభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

## రోడ్లు, డ్రైనేజీలను శుభ్రం చేయించిన ఎంపీఓ

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో ఈ బయ్యారం క్రాస్ రోడ్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వరకు పేరుకుపోయిన మట్టితో ప్రజలు వాహదారులు తీవ్ర ఇబ్బందులు పడటం గమనించి మండలంలోని 23 గ్రామపంచాయతీలకు చెందిన సెక్రటరీలు, మల్టీపర్పస్ వర్కర్ల సహాయంతో శుభ్రం చేసే పనులను చేపట్టామని ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. మంగళవారం ఆయన స్వయంగా రంగంలోకి దిగి రోడ్డుకు ఇరువైపులా దుమ్ము లేగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారు. ఆఫీసులో కూర్చుని ఉండటం, ఆఫీసులో పనిచేయడం కాదని ప్రతిరోజు గ్రామపంచాయతీలో తిరుగుతూ 23 గ్రామపంచాయతీలను పరిశీలిస్తున్నట్లుగా తెలియజేశారు. మరో మూడు రోజులపాటు ఈ.బయ్యారం గ్రామపంచాయతీ ఇది శుభ్రం చేసే పనులు చేపడతామని, తన పని తనను చేసుకొనిస్తే అన్ని పంచాయతీల్లో అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చూపిస్తానని ఆయన తెలియజేశారు. సహకరిస్తున్న సెక్రెటరీలకు మల్టీపర్పస్ వర్కర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. స్వయంగా ఎంపిఓని రోడ్లపై తిరుగుతూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ఉంటే గ్రామస్తులు ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నారు.



# ఉచిత విద్యా,ఉపాధి కల్పనకై జనవరి 12న ఛలో పార్లమెంట్



**–డిసెంబర్ 28 నుండి 31 వరకు ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– జనవరి 12న దేశంలో అందరికీ ఉచిత విద్య, ఉపాధి కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మరియు ఇతర 16 విద్యార్థి సంఘాలు చలో పార్లమెంట్ నిర్వహిస్తున్నట్లు మంచి కంటి భవన్లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు, అందరికీ ఉచిత విద్య,ఉపాధి కల్పించాలని జనవరి 12వ తేదీన చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 3 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని, ఈ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రభుత్వ విద్యా సంస్థలకు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందనీ, సంవత్సరానికి 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానన్న కేంద్ర ప్రభుత్వ హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, జరిమానాలు విధిస్తున్నారనీ, ప్రశ్నించే గొంతుకులను నిర్బంధించే చర్యలు ప్రజాస్వామ్యంలో ఉండరాదన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక జవహార్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో నిరసన తెలిపితే 20వేల రూపాయల జరిమానా విధిస్తామని వైస్ ఛాన్సర్ సర్కులర్ జారీ చేయడం అప్రజాస్వామికమన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ఎన్టిఏ ద్వారా అన్ని రకాల జాతీయస్థాయి పోటీ పరీక్షలను కేంద్రమే నిర్వహించాలని చూస్తుందన్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలన్నీ ఎన్టిఏ నిర్వహించడం ద్వారా అధికార కేంద్రీకృతమై తమిళనాడులో జాతీయస్థాయి మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్ లో అవకతవకలు జరిగిన మాదిరిగా ఇతర పోటీ పరీక్షల్లో జరిగే అవకాశం ఉందన్నారు. ఎన్ టిఏ అనే ఒకే గొడుగు కింద జాతీయస్థాయి పోటీ పరీక్షలు అన్నీ నిర్వహించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బిసి విద్యార్థులకు ఇచ్చే జాతీయస్థాయి ఫెలోషిప్ లు కోత విధిస్తున్నారని, ఈ కారణం చేతనే జాతీయ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. అందరికీ ఉచిత విద్య,అందరికీ ఉపాధి కల్పించాలని చేపట్టబోయే చలో పార్లమెంట్ కార్యక్రమానికి ప్రజాస్వామిక వాదులు అందరూ మద్దతు ప్రకటించాలన్నారు.

–డిసెంబర్ 28 నుండి 31 వరకు ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ ఉత్సవాలు

డిసెంబర్ 28 నుండి 31 వరకు ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, క్విజ్, విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామనీ, తదితర విభాగాలలో భద్రాద్రి కల్చరల్ ఫెస్ట్ పేరుతో వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగకృష్ణ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు రామ్ చరణ్, నాయకులు చింటూ ,చరణ్ ,నిఖిల్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిబలిజ సంఘంవారిని బిసిలో చేర్చాలి

**– ఎమ్మెల్యే కూనంనేనికి వినతి**

చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) – స్వాతంత్ర్యము రాకముందు నుండి తెలంగాణాలో స్థానికంగా నివశిస్తున్న శెట్టిబలిజ కులస్తులను తెలంగాణ ఏర్పడిన తరువాత 26 బి.సి. కులాలను తొలగించారని, తిరిగి బిసి–బి లో చేరాలని శెట్టి బలిజ సంఘం భప్పిడి కోటేశ్వరరావు, పొద్ మోహన్‌రావులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు. మంగళవారం శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేనికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యము రాకముందు నుండి మా తాత ముత్తాతలు తెలంగాణలో వచ్చి స్థిరపడి నివశిస్తున్నామని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి మా కులస్తులను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చి బి.సి.లుగా గుర్తించి తమ పిల్లలకు బి.సి. స్కాలర్షిప్, ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్, బి.సి. సంక్షేమ పథకాలు తదితర ప్రయోజనాలు ప్రభుత్వం నుండి పొందామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆంధ్రా కులాలు అని 26 బి.సి. కులాలను గత ప్రభుత్వం జాబితా నుండి తొలగించిందని, దీనివలన ఆంధ్రాలో వారు బి.సి.లుగాను, తెలంగాణాలో ఓ.సి.లుగా పరిగణించి జీవించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి ప్రయోజనాలు, పథకాలు, రిజర్వేషన్లు పొందలేకపోతున్నామని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఉద్యోగ నియామకాలలో ఓ.సి.బి. కోటా కూడా కోల్పోయమన్నారు. ఆర్థికంగా, సామాజికంగా బాగా వెనుకబడిన శెట్టిబలిజ వారంతా ఇక్కడే పుట్టి, పెరిగి, ఇక్కడే చదువుకొని, ఇక్కడే స్థిరపడి ఉన్నామని తమను "బిసి కులాల" జాబితాలో తిరిగి చేర్చి, కొనసాగించాలని, తద్వారా వారికి రిజర్వేషన్లు, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరారు.



# భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్‌కు రైళ్ళను పునరుద్దరించాలి

**– అఖిలపక్షం నాయకుల ఆద్వర్యంలో స్టేషన్ మాస్టర్‌కి వినతి**



కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – భద్రాచలం రోడ్డుకు వచ్చే రైళ్లని పునరుద్ధరించకపోతే అఖిలపక్ష ఆధ్వర్యంలో ధర్నా చేయడం తప్పనిసరి అని కుదమసింహం ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు అందరూ కలిసి రైల్వే స్టేషన్ మాస్టర్‌కి మంగళవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం బొగ్గు రవాణా కోసం మాత్రమే ఈ రైల్వే స్టేషన్ పనిచేస్తుందే తప్ప ప్రజల కోసం ప్రజల సౌకర్యార్థం పనిచేయడం లేదని ఆరోపించారు. ఒకవేళ రైల్వే డిపార్ట్మెంట్ వాళ్లు పాలు ప్రకటించిన విధంగా వారం లోపు రైళ్ళను నడపకపోతే ఆందోళన చేయడం తప్పనిసరిగా అరెస్టులకు వెనకాడబోమని ఉద్ఘటించారు. అధికారులు కేవలం బొగ్గు సరఫరా చేసి రైల్వే శాఖకు రెవిన్యూ అందించడానికి తప్ప ప్రజల బాగోగులు పట్టించుకోవట్లేదని, ముఖ్యంగా ఉదయాన్నే బయలుదేరే సింగరేణి రద్దు చేశారని, కొల్హాపూర్ లేకుండా చేశారని ఆరోపించారు. దీనివల్ల వ్యాపారస్తులకు ఎంతో లాభదాయకం చిన్నచిన్న స్టేషన్లో ఆగే రద్దు చేయాలని దీనివల్ల గిరిజనులకు దళితులకు చాలా ఇబ్బంది జరుగుతుందని, ముఖ్యంగా భద్రాచలం రాముడు దగ్గరకు వచ్చి యాత్రికులకు సౌకర్యం లేకుండా పోయిందన్నారు. ఒక వారంలోపు రైళ్ళలో కొన్నింటినైనా పునరుద్ధరించకపోతే ఆందోళన తప్పనిసరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అన్నవరం సత్యనారాయణ, సిపిఐ పార్టీ నుంచి శ్రీనివాస్, బత్తుల సత్యనారాయణ, సిపిఐ ప్రజా పదాలను ఎదుర్లాపురం గోపాల్ రావు, ధర్మ, గుండా రమేష్, ఎమ్మార్పీఎస్ రైల్వే పోరాట కమిటీ నుండి పవన్ కళ్యాణ్, చైతన్య, కల్లూరు కృష్ణ, సతీష్, మొదలు హాజరై స్టేషన్ మాస్టర్ కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. స్టేషన్ మాస్టర్ కుందన్ కుమార్ స్వీకరించి రైల్వే జిఎంకి ఏరియా మేనేజర్ ద్వారా పంపి త్వరితగా రైలు వచ్చి ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు.

# నల్ల బెల్లం పట్టివేత.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో సిబ్బంది టేకులపల్లి మండలంలో మంగళవారం తెల్లవారుజామున రుక్మా తండా, సాయన్నపేట, 9వ మైల్ తండ గ్రామాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. రేగళ్ల గ్రామంకు చెందిన గణేష్, 9వ మైల్ తండా కు చెందిన దేవీలాల్, హరి అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వారివద్ద నుండి 150 కేజీ ల నల్లబెల్లం, 10 కేజీల పటిక, 18 లీటర్ల నాటుసారాయిని సీజ్ చేసి రవాణాకు ఉపయోగించిన ఒక బజాజ్ ఆటో, హీరో బైక్, రెండు మొబైల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ ముబాషీర్ అహ్మద్, హెడ్ కానిస్టేబుల్స్ బాలు, కానిస్టేబుల్స్ సుదీర్, వెంకటేష్, హరీష్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీల్లో విజేతగా నిలిచిన కె.లాస్య






పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – ఇటీవల విశ్వహిందు పరిషత్ ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీల్లో మండలపరిధిలోవని కరకవాగు గ్రామానికి చెందిన డిఎవి పాఠశాల విద్యార్థిని కలకోల లాస్య పాల్గొని ప్రధమ బహుమతి సాధించింది. డిఎవి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లాస్య వరుసగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మొదటి విజేతగా నిలించింది. రాష్ట్రస్థాయిలో గెలుపొందినందుకు గాను పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులు, విద్యార్థులు లాస్యకు శుభాకాంక్షలు తెలియాచేశారు. జాతీయస్థాయిలో కూడా జరిగే పోటీల్లో పాల్గొని విజేతగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

## నిబంధనలకు విరుద్ధమైన రివర్షను తొలగించండి

– ఎమ్మెల్యే కూనంనేనికి విద్యుత్ ఇంజనీర్లు వినతి

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – విద్యుత్ సంస్థల్లో నిబంధనలకు విరుద్ధమైన రివర్షన్లు తొలగించాలని విద్యుత్ ఇంజనీర్లు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే కూనంనేనికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యుత్ సంస్థల యాజమాన్యం విద్యుత్ ఇంజనీర్ల సమస్యలను పట్టించుకోలేదని, ఈ రివర్షన్లు వల్ల ఇంజనీర్లు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సంజీవయ్య, జె.శ్రీనివాస్, కిరణ్‌కుమార్, అనిల్, గోపి, కుమార్, రాందాస్, మల్లిఖార్జున్, ఆర్‌జె.అనిల్, అంజయ్య,

